17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 22 ఏప్రిల్ 2024 | పేజీలు 11



ఇదే మాట ఏపీలో ప్రతి మహిళ నుంచి వినిపిస్తోంది

## టీడీపీ వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుంది

మహిళల ఆర్థిక స్వావలంబన టీడీపీతోనే సాధ్యం

ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన

రూరల్ మండలంలో విస్తృతంగా ప్రచారం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి మహిళకు న్యాయం జరుగుతుందని.. ఇదే మాట ప్రతి చోట వినిపిస్తోందని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి, మాజీ మంత్రి పరిటాల సునీత కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఆమె తొలిసారి ఎన్నికల ప్రచార పర్వంలో దిగారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కక్కలపల్లి కాలనీ పంచాయతీ, నందమూరి నగర్ లోని నరిగమ్మ దేవస్థానంలో స్థానిక టీడీపీ శ్రేణులతో కలసి పూజలు నిర్వహించిన అనంతరం ఆమె ప్రచారం ప్రారంభించారు. కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఇంట్లో ఎంత మిగతా 2లో



అనంతపురం టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కు బీ ఫాం అందజేత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

అనంతపురం టీడీపీ అభ్యర్థిగా దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు బీ ఫామ్ ను అందించారు. ఉండవల్లి లోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం అర్బన్ లో టీడీపీ జెండాను ఎగరేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ సీటు ను బహుమతిగా అందిస్తానని ఆయన కు స్పష్టం చేశారు.

## అభ్యర్థి మార్పుతో ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు





దళిత ద్రోహులు చంద్రబాబు, నారా లోకేష్

కార్యకర్తలకే భవిష్యత్తు లేదు ప్రజలకేమిస్తావ్?

టిడిపి ప్రచార సామగ్రిని తగలబెట్టిన కార్యకర్తలు

చంద్రబాబు ప్రకటించిన తొలి జాబితాలోనే అభ్యర్థిత్వం సాధించిన మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్‌కు బి ఫారం అందించే తరుణంలో అధిష్టానం అనూహ్యంగా తెరపైకి ఎమ్మెస్ రాజు పేరును తెచ్చింది. సునీల్‌కుమార్‌ను తప్పించడంతో ఈరన్న అనుచర వర్గం ఒక్కసారిగా ఆగ్రహావేశాలకు లోనై ప్రచార సామాగ్రిని దగ్ధం చేశారు. మిగతా 3లో

**మడకశిర మేజర్ న్యూస్**

గడిచిన నెలన్నర రోజులుగా మూడు పర్యాయాలు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. బైక్ ర్యాలీ మొదలుకొని శంఖారావం సభను సైతం ప్రత్యర్థి పార్టీలకు చుక్కలు చూపించేలా నిర్వహించారు. వివిధ పార్టీలకు చెందిన నేత ల్ని కూడా పార్టీలోకి ఆహ్వా నించి పార్టీని ముందుకు తీసుకు వెళుతున్న తరుణం లో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకొని డాక్టర్ సునీల్ కు మొండి చేయి



## బీ ఫామ్ అందుకున్న టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

- జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేతుల మీదుగా అందుకున్న అభ్యర్థులు
- తెలుగుదేశం పార్టీలో జోష్
- నేడు నామినేషన్ కు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థుల బీఫామ్ ను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఆదివారం అందుకున్నారు. ఉండవల్లి లోని నారా చంద్రబాబు నాయుడు నివాసంలో ఆదివారం ఉదయం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయన చేతుల మీదుగా బీఫామ్ ను అందజేశారు. అనంతపురం ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ అవకాశం కల్పించగా ఆయనకు బీఫామ్ అందజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థులలో భాగంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం అభ్యర్థిగా అమిలినేని సురేంద్ర బాబు, గుంతకల్లు అభ్యర్థిగా మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం, సింగనమల అభ్యర్థిగా బండారు శ్రావణిశ్రీలకు అవకాశం కల్పించారు. దీంతో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు మిగతా 2లో



సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా బీఫామ్ అందుకున్న సందర్భంగా ఎమ్మెస్ రాజుకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల మురళీమోహన్.

## వైయస్సార్‌సీపీతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

టీడీపీ నుండి వైయస్సార్ సీపీలోకి చేరిన యువత



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా అంబేద్కర్ నగర్ కు చెందిన టీడీపీ నాయకులు సాకే రవిచంద్ర, ధర్మవరం నరసింహులు, జేసీ ఉదయ్, సంపత్ కుమార్, సాకే పవన్ కుమార్, సురేష్ బాబు, వారి మిత్ర బృందం వైసీపీ నగర అధ్యక్షుడు వాసగిరి నాగ్ అద్వర్యం లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పనిచేస్తామని తెలిపారు. వైఎస్ జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారని, అనంతపురం నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ అనంత విజయం ఖాయమని చెప్పారు. మిగతా 3లో



## నీచ రాజకీయాలకు కేరాఫ్ తోపుదుర్తి కుటుంబం

రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సీపీకి రాజకీయ సమాధి
ప్రజల్లో తమ పార్టీపై పై పూర్తి నమ్మకం ఉంది
నీటి విషయంలో రాజకీయాలేంటి..?
పరిటాల కుటుంబం అలాంటి రాజకీయాలకు దూరం
04

### జనసేన లీడర్ నాగబాబును కలిసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాపు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం ఎమ్మెల్యే, బిజెపి నాయకులు కాపు రామచంద్ర రెడ్డి జనసేన సీనియర్ లీడర్ నాగబాబును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాయదుర్గం, రాష్ట్రం రాజకీయా లపై చర్చించినట్లు బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్ తో రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలని బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలు అభ్యర్థుల అత్యధిక సీట్లు గెలవాలని నాగబాబు తెలిపారన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శ్రమ పడాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలుపుకు సహకరించాలని నాగబాబు కాపు రామచంద్రారెడ్డిని సూచించినట్లు తెలిపారు.





## రామరాజ్యంను తలపించేలా జగనన్న పాలన

- అర్హత ప్రామాణికంగా పథకాలు అందించాం
- మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం
- ఎన్నికల ప్రచారంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బుల్ అహ్మద్

**కదిరి, మేజర్ న్యూస్ :** రామ రాజ్యం మనం చూడలేదు కానీ.. ఆ రామరాజ్యాన్ని తలపించేలా జగనన్న ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలను కొనసాగించారని.. తిరిగి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని ప్రజలకు కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్ మక్బుల్ అహ్మద్ పిలుపుని చ్చారు. ఆదివారం నంబులపూలకుంట మండల పరిధిలోని ధనియానిచెరువు పంచాయతీలోని సోమరాజు కుంట, కోటిరెడ్డివారి పల్లి, దళితవాడ, గ్రామాలలో సింగల్ విండో అద్యక్ష్యుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, యువ పారిశ్రామికవేత్త బాల కృష్ణ నాయుడు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించగా.. మిగతా 2లో

## రామరాజ్యంను తలపించేలా జగనన్న పాలన

▸▸ మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యే అభ్యర్థి బివిస్ మక్బుల్ అహ్మద్ పాల్గొని గడప గడపకు వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను కదిరి ఎమ్మెల్యేగా గెలిపించా లని ఓటర్లను అభ్యర్థిం చారు. కులం, మతం ప్రాంతాలతో పాటు రాజకీయాలు చూడ కుండా రాష్ట్ర ప్రజలం దరికీ సంక్షేమాన్ని పంచిపెడుతున్న సీఎం జగనన్నతోనే సామా జిక న్యాయం సాధ్య మవుతుందని ఎమ్మె ల్యే అభ్యర్థి ఓటర్లకు సూచించారు. 2014లో కలిసున్నప్పుడు ఒక మాట 19 లో విడి పోయినప్పుడు మరొక మాట మాట్లాడే రెండు నాలుకల ధోరణి కలిగిన కూటమి సభ్యుల కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికలలో అధికారం కోసం అడ్డదారులు తొక్కుతూ సీఎం జగనన్నపై చేసిన హత్యాయత్నానికి పాల్పడిన తెలుగు దేశం పార్టీ నాయకు లకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. నిరుపేదలకు అండగా నిలబడుతూ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతిగా ఎదుగుతున్న జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వారికి సూచించారు. ఈ ప్రచార కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్య క్షులు బత్తల హరిప్ర సాద్, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సర్పంచ్ దిల్షాద్, ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, వాటర్షెడ్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరాం రెడ్డి, స్థానిక నాయకులు అల్లా బక్షు, చెన్న కృష్ణారెడ్డి, మున్వర్, చిన్న, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖలకు కన్వీనర్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ధర్మవరం టౌన్ గిర్రాజు కాలనీకి చెందిన ఉస్మాన్ (25), అను వ్యక్తి తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని చనిపోయినాడు. ఉస్మాన్ ధర్మవరం నందు బజాజ్ ఫైనాన్స్ లో పని చేస్తాడు. ఉస్మాన్ కు ఒక కొడుకు ఉన్నాడు. ఉస్మాన్ ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఉస్మాన్ భార్య పేరు శంషాద్. దీంతో వారి కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు.

## టీడీపీ వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుంది

▸▸ మొదటి పేజీ తరువాయి



మంది పిలల్లు ఉన్నా అందరికీ అమ్మకు వందనం, అలాగే ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం వంటి వాటి గురించి వివరిం చారు. ఈ సందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మేము భారీ మెజార్టీతో గెలవడం ఖాయ మనిపిస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలంతా టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్న ట్టు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. ఈ ప్రభుత్వంలో తమకు ఎలాంటి మంచి జరగలేదని.. గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన పథకాల గురించి చర్చించుకుం టున్నారన్నారు. వారంతా మే 13 కోసం ఎదురు చూస్తున్నారని.. ఈసారి కచ్చితంగా రాప్తాడులో టీడీపీ జెండా ఎగురుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## వ్యాసాపురంలో ఎన్నికల ప్రచారం

### పాల్గొన్న వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గంలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఆదివారం ఉరవకొండ మండలం వ్యాసాపురంలో గ్రామం లో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం పై వివరించారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని కోరారు.ప్రజల నుంచి వారికి అనూహ్య స్పందన లభించింది. అడుగడుగునా అపూర్వ ఆదరణ చూపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్ రాజుకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో సంబరాలు

**శింగనమల మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు



నాయుడు ఎమ్మెస్ రాజుకు బీ ఫామ్ పట్టా మంజూరు చేయడంతో అతని వర్గీయులు ఆదివారం సంబరాలు జరుపుకున్నారు.
మండల కేంద్రం అంబెడ్కర్ విగ్రహముకు పూలమాల లేసి నివాళులర్పించారు.
మండలం సొంత నియోజకవర్గం కావడంతో రాష్ట్ర ఎస్ టి సీఎం అధ్యక్షులు మాట్లాడుతూ ఎమ్మెస్ రాజుకు మడకశిర నియోజకవర్గం కు టికెట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు అలానే సింగనమల మండల కేంద్రానికి చెందిన ఎంఎస్ రాజును మడకశిర నియోజకవర్గం లో భారీ మెజార్టీతో గెలిపించి నారా చంద్రబాబు నాయుడు కో గిఫ్ట్ గా ఇస్తామని అలానే ఇన్నాళ్లు బడుగు బలహీన వర్గాల కోసం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు కష్టపడినందుకు తగిన ఫలితం దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, సాకే అనిల్ కుమార్ ,సుధాకర్ ,వడ్డే సుంకన్న ,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గంలో

# టీడీపీ ప్రచార హోరు

### ఓ వైపు బీఫామ్ అందుకున్న దగ్గుపాటి

### ఇంకో వైపు 50డివిజన్లు, 4పంచాయతీల్లో జోరుగా ప్రచారం

### కదిలిన పసుపు సైన్యం.. అంతటా మంచి స్పందన

### అర్బన్ లో టీడీపీ జెండా ఎగురవేస్తామన్న నాయకులు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పసుపు దండు కదిలింది. ఓ వైపు అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ బీఫామ్ అందుకోగా.. ఇంకో వైపు పార్టీ శ్రేణులంతా ప్రచార పర్వంలోకి దిగారు. మొత్తం 50డివిజన్లు, నాలుగు పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉండ వల్లిలోని చంద్రబాబు చేతుల మీద దగ్గుపాటి బీఫామ్ అందుకు న్నారు. విజయంతో తిరిగి రావాలని దగ్గుపాటికి చంద్రబాబు ఆశీర్వ దించారు. కచ్చితంగా అర్బన్ స్థానాన్ని గెలిపించి మీకు కానుకగా ఇస్తానని దగ్గుపాటి ధీమా వ్యక్తం చేశారు. ఇక నియోజకవర్గంలో పార్టీ శ్రేణులంతా ప్రచార పర్వంలోకి దిగారు. మొత్తం డివిజన్లలో మాజీ కార్పొరేటర్లు, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్చార్జిలు, వివిధ విభాగాల నాయకులు ప్రచారంలోకి దిగారు. ఇంటింటా తిరుగుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు వస్తేనే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని వివరించారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా.. మీ సమస్యలు పరిష్కారం కావాలన్నా.. దగ్గుపాటిని గెలిపించాలన్నారు. దగ్గుపాటి గెలిస్తే.. డంపింగ్ యార్డు తరలింపు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ప్రతి డివిజన్ లో పార్కుల అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, పరిశ్రమల స్థాపన, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటివి చేస్తారన్నారు. ప్రజల నుంచి వచ్చి న స్పందన చూస్తుంటే.. కచ్చితంగా ఈసారి అర్బన్ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

## బీ ఫామ్ అందుకున్న టిడిపి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు

▸▸ మొదటి పేజీ తరువాయి

వారి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా తమను నిర్ణయించడంపై వారు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో భారీ మెజారిటీతో విజయం సాధించి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా అంది స్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికలలో అఖండ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. ఆయా నియోజకవర్గాలలో ప్రత్యేక గుర్తింపు సాధించిన వారికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా నిర్ణయించామని విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలని చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు.

### నామినేషన్ల కోలాహలం

ఆదివారం బీఫాం దక్కించుకున్న ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు సోమ వారం ఆయా నియోజకవర్గాల పరిధిలో తమ నామినేషన్లను దాఖ లు చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టారు. మరో నాలుగు రో జులలో నామినేషన్ల గడువు ముగిస్తుండడంతో సోమవారం అధిక సంఖ్యలో నామినేషన్లను దాఖలు చేస్తారని పెద్ద ఎత్తున రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మంగళవారం సెంటిమెంట్తో దాఖలు చేయని వారు చివరి రోజు గురువారం పెద్ద సంఖ్యలో వేసేందుకు అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాలు వెల్లడించాయి.

## అధైర్యపడకండి నేనుంటా ప్రలోభాలకి లొంగద్దు

### మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మున్సిపాలిటీకి చెందిన పూజారి నరేష్ తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ఐటిడిపిలో వుంటూ తెలుగుదేశం పార్టీకి సేవలు చేస్తున్న నరేష్ వైసిపిలో చేరి అక్కడ వుండలేక తిరిగి టిడిపిలోకి టిడిపి మాజీ మున్సిపల్ చైర్మన్ వాల్మీకి నాయకుడు వైపి రమేష్ ఆద్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైపి రమేష్ మాట్లాడుతూ వాల్మీకులకు టిడిపి పార్టీ అన్ని వెళల్లో అండగా వుంటుందని, ఎవ్వరూ కూడా అధైర్య పడకండి అంటూ భరోసానిచ్చారు.

## బి-ఫామ్‌ను అందుకున్న గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ



అభ్యర్థి గా గుమ్మనూరు జయరాం కు బి-ఫామ్‌ను టిడిపి అధినేత చంద్రబాబు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో అందించారు. గుమ్మనూరు జయరాం పార్లమెంట్ అభ్యర్థి అంబికాతో పాటు మిగిలిన అసెంబ్లీ అభ్యర్థులతో కలిసి బీఫామ్‌ను గుమ్మనూరు జయరాం అందుకున్నారు. విజయంతో తిరిగి రావాలని చంద్రబాబు తెలిపారని, గుంతకల్లు నియోజకవర్గం స్థానాన్ని గెలిచి బహుమతిగా ఇస్తానని గుమ్మనూరు జయరాం తెలిపారన్నారు.

## జనసేనలోకి బిసీ నేత ద్రోణ వెంకటేష్

### పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిసీ నాయకుడిగా పేరుగాంచిన ద్రోణ వెంక టేష్ జనసేన పార్టీ లోకి చేరారు. జన సేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆయ నకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వడ్డెర సామాజిక వర్గానికి చెందిన ద్రోణ వెంకటేష్ తండ్రి వడ్డే హనుమన్న అలియాస్ ఆర్ వో సి క్రాంతి 1999 లో 'అన్న తెలుగుదేశం' పార్టీ తరఫున పుట్టపర్తి అప్పటి గోరంట్ల నియోజకవర్గం నుండి పోటీ చేశారు. అనంతరం తెలుగు దేశం పార్టీ ధర్మవరం పట్టణ అధ్యక్షులుగా కూడా ద్రోణ వెంకటేష్ తండ్రి పని చేశారు. రాజకీయాలపై మక్కువతో ద్రోణ వెంకటేష్ కూడా తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులుగా, హిందూ పురం నియోజకవర్గం తెలుగుదేశం యూత్ ఇన్చార్జిగా పనిచేశారు. ఆ తర్వాత వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. అయితే వైసిపి సిద్ధాంతాలు నచ్చక గత నాలుగు సంవత్సరాల నుండి రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్న ద్రోణ వెంకటేష్.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆలోచన ధోరణి నచ్చి పిఠాపురంలో పవన్ కళ్యాణ్ స్వగృహంలో జనసేన పార్టీలోకి చేరారు.



## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాం

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కంబదూరు మండలంలోని గుల్యం, రాంపురం, వైసి పల్లి గ్రామాలలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాల్లో సీసీ రోడ్లు కూడా వేయలేదని, మరి గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో అర్థం కావట్లేదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌళిక వసతులతో పాటు సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. అందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్సార్ సీపీ తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

▸▸ మొదటి పేజీ తరువాయి

కార్యక్రమంలో వైయస్సార్ సీపీ ఎస్సి సెల్ జిల్లా, నగర అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, సాకే కుళ్ళాయి స్వామి, కార్పొరేటర్ లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీలోకి చేసిన విద్యార్థి నాయకుడు.

అనంతపురం నగరంలోని నవోదయ కాలనీకు చెందిన ఏబీవీపీ నాయకుడు వెంకటేశులు, వారి మిత్ర బృందం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైయస్సార్ సీపీ లో చేరారు. ఈ సందర్భంగా వెంకటేశులు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకురావడమే కాకుండా పేదలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్ సీపీ ను మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల దేవాలయమునకు రూ.51వేలు విరాళం అందించిన దాత వేలూరి మరియప్ప దంపతులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం తారక రామ్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల దేవాలయమునకు కనేకల్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరీ మరియప్ప మధు దంపతులు ఆదివారం ఆ దేవాలయ కమిటీ సభ్యులు తిక్క స్వామికి రూ.51వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తిక్క స్వామి మాట్లాడుతూ కనేకల్ మండల కేంద్రం తారక రామ్ నగర్లో గత కొద్ది సంవత్సరాలుగా ఈ దేవాలయ నిర్మాణం జరుగుతుంది నిర్మాణం ఖర్చు అధికంగా ఉండడంతో విడుతల వారీగా పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ దేవాలయానికి విరాళాలు రాసిన భక్తులు సకాలంలో చెల్లించి దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని భక్తాదులకు విజ్ఞప్తి చేశారు.

## ఓబుళాపురం గ్రామంలో వ్యక్తి ఆత్మహత్య

### భార్య గొడవ పడి పుట్టింటికి పోయిందని ఆత్మహత్య



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : డి హిరేహాల్ మండలం ఓబుళాపురం గ్రామంలో భార్య గొడవ పడి పుట్టింటికి పోయిందని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు ఇలా... ఓబుళాపురంకు చెందిన ప్రకాష్(38) అనే వ్యక్తి టీ బంకు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య మల్లమ్మ, ఒక కొడుకు, కూతురు సంతానం. ప్రకాష్ అతిగా మద్యం సేవించి భార్యతో గొడవ పడుతూ, కొడుతున్నాడని, ఇంటికి దూరంగా ఉంటే మారతాడనే ఉద్దేశంతో, మల్లమ్మ పుట్టింటికి పోవడంతో ప్రకాష్ తన భార్యను ఇంటికి తీసుకురావడానికి పోగా ఆమె రానని చెప్పడంతో, ప్రకాష్ ఇంటికి పోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ రాడ్ కు నవారుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇంటి చుట్టుపక్కల వారు ప్రకాష్ ఎంతసేపటికి ఇంటి బయటికి రాకపోవడంతో కిటికీలో నుంచి చూసి, డోర్ పగలగొట్టి లోపలికి పోయి, ప్రకాష్ ని ఉరి నుండి కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయి ఉండినాడని, మృతుని భార్య మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి

## వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ

### ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన చాబాల, పొలికి గ్రామాల్లో ఇండియా కూటమి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి ఎన్నికల ప్రచారం లో భాగంగా హొటల్ అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న తొమ్మిది గ్యారెంటీలను వై మధుసూదన్ రెడ్డి ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, విభజన హామీలు సైతం సాధించాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలన్న విషయాన్ని ప్రజలు గమనించాలని చెప్పారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల హస్తం గుర్తుకే తమ అమూల్యమైన ఓటును వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రచారానికి గ్రామాల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పోలికి గ్రామానికి చెందిన 10కుటుంబాలు వై మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు. పార్టీ విజయానికి తమ వంతు సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభ్యర్థి మార్పుతో

## ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

చూపడంతో ఆ వర్గం అగ్రహా వేశాలతో ఊగిపో యింది. అంతటితో ఆగ కుండా ఆదివారం రోజు పార్టీ కార్యాలయం ముందు ప్రచార సామాగ్రిని మొత్తం దహనం చేసి,దళిత ద్రోహులు చంద్రబాబు, నారా లోకేష్‌లు అంటూ నినాదాలు చేస్తూ మాటతప్పిన పప్పు లోకేష్ అంటూ పరుష పదజాలలతో తిట్ల దండకం అందుకున్నా రు. అంతటితో ఆగకుండా జోళ్ళతో (చెప్పులతో) లోకేష్, చంద్రబాబు చిత్రపటాలపై కొడుతూదళిత ద్రోహులు అంటూ నినదించారు. కార్యకర్తలకే భవిష్యత్తు గ్యారెంటి ఇవ్వలేని చంద్రబాబు ఇక ప్రజలకి భవిష్యత్తు గ్యారెంటీ ఏమి ఇస్తారు అంటూ శాపనార్థాలు పెట్టా రు. ఇక నుండి చంద్రబాబు పార్టీని మడకశిర నియోజకవ ర్గంలో భూస్థాపితం చేసి, మడత పెట్టేస్తామంటూ ఆగ్రహావేశాలతో పార్టీ శ్రేణు లు, కార్యకర్తలు ఊగిపోయా రు. మడకశిర నియోజకవర్గం లో



స్థానికులకే టికెట్ యిస్తా మని నమ్మబలికి, స్థానికేత రు లకు ఎలా యిచ్చారు.. దీనికి సమాధానం చెప్పాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపిం చారు. అభ్యర్థి ఎమ్మెస్ రాజు పై కూడా విరుచుకోపడుతు ఎమ్మెస్ రాజు గో బ్యాక్ అంటూ నినదించారు. స్థానికేతర్లు వద్దు స్థానికుడే ముద్దు అంటూ మరో మారు నినాదం అందుకొన్నారు. మడకశిరలో మాదిగలు లేరా వలస మాదిగ లే దిక్కయ్యా రా అంటూ తూర్పారబట్టారు. మడకశిర, అమరాపురం, తదితర మండలాల్లో నిరసన కార్యక్రమాలు మిన్నంటాయి. నమ్మించి నట్టేట ముంచి చంద్రబాబు నారా లోకేష్‌లు ఈరన్న, తనయుడు సునీల్‌లకు గొంతు నులిమేసారని, దీనికి బదులు ఇంత విషయం ఇచ్చి ఉంటే బాగుండేదని భావోద్వేగంతో పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ అశ్వద్ధామ ప్ప ,హనుమంత గౌడు, దళిత యువ నాయకుడు నాగరాజు, రాజగోపాల్, ఈశ్వర్ సాగర్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి జడ్పీటీసీ కదిరిప్ప చేరిక



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం ఎండీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో గుంతకల్లు మండలం పులగుట్టపల్లి జడ్పిటిసి కురువ కదిరప్ప 50కుటుంబాలతో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన కురవ కదిరప్పకు మరియు 50 కుటుంబాలకు గుమ్మనూరు శ్రీనివాసులు పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర్ రెడ్డి.. నామినేషన్ దాఖలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై విశ్వేశ్వర్ రెడ్డి నేడు (సోమవారం) నామినేషన్ దాఖలు చేయనున్నట్లు, నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర ప్రజలు ప్రయోజనం పొందినట్లు గుర్తు చేశారు. అందరి ఆశీస్సులతో తిరిగి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మనందరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి యువజన శ్రామిక రైతు పార్టీ తరఫున ఉరవకొండ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు ప్రజలందరి ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని, ఈ కార్యక్రమానికి నేడు ఉదయం 9.15 గంటలకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరుతున్నట్లు విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.

## పలు వార్డులో ప్రజాగళం నిర్వహించిన గుమ్మనూరు నారాయణ స్వామి

### ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గ



ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని 9వ వార్డు మహబూబ్ నగర్‌లో ప్రజాగళం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులో నాయకులు, ప్రజలు గుమ్మనూరు నారాయణ స్వామిలకు ఘనస్వాగతం పలికి వార్డులో వైసిపి నుంచి తెలుగుదేశంలోకి 100కుటుంబాలు చేరారు. పార్టీలో చేరిన వారిలో బాల్యం మధు (మేస్త్రి), వద్దే ఆది నారాయణ, చాకలి వెంకటేశ్వర్లు, చిన్ని, అబ్దుల్ రహిమాన్, సిల్వర్ మస్తాన్, డి.గౌస్పీర్, బురుజులు భాష, కురువా మస్తానయ్య, ఉడదాల అశోక్, షేక్ దదు, మేకల శేక్షావలి, బాల్యం లక్ష్మీనారాయణ, అశోక్, ఖాజా, వద్దే సుధాకర్, డి. బాబా ఫక్రుద్దీన్, మరియు తదితరులు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ ఎక్స్. కౌన్సిలర్ లక్ష్మి నారాయణ, టీడీపీ సీనియర్ నాయకులు వద్దే ఆదినారాయణ, బూత్ కన్వీనర్ గుమ్మనూరు గోవింద్, వార్డ్ కార్యదార్ది రవి కుమారు మరియు టీడీపీ, బీజేపీ, జనసేన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీవిని ఎరుగని రీతిలో గుమ్మనూరు నామినేషన్ కు ఏర్పాట్లు

### మూడు పార్టీల కుటుంబ సభ్యులు తరలిరండి

### రికార్డులు తిరిగి రాద్దాం... జెండా ఎగరేద్దాం - టీడీపీ



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు చరిత్రలో కనివిని ఎరగని రీతిలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి గుమ్మనూరు జయరాం నామినేషన్ ను చేసి చూపిద్దామని తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. సోమవారం ఉదయం 10:30గంటల నుండి సాగే ర్యాలీలో తెలుగుదేశం, బిజెపి, జనసేన కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు, నాయకులు అందరూ కలిసి మస్తానయ్య దర్గాకు చేరుకోవాలని కోరారు. కార్యకర్తలు, నాయకుల సమూహంతో గుంతకల్లు పురవీధుల గుండా పసుపు మాయంతో జనసంద్రంతో తరలివెళ్లి నామినేషన్ దాఖలు చేస్తామని స్పష్టం చేశారు. కావున ప్రతి తెలుగు తమ్ముళ్లు బిజెపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు తరలి రావాలని రికార్డులు బద్దలు కొట్టాలని వారు కోరారు. ఈ ర్యాలీలో శాంతియుతంగా సామరస్యంగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలుగా సాగాలని కోరారు.

## కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత

డి హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొడిసిలపల్లి



గ్రామంలో శ్రీ రాముల నవమి మరియు శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో గోడిసిలపల్లి గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా కబ్బడి పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నిర్వహణ మొత్తం జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి సొంత నిధులతో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో దాదాపుగా 35 టీమ్స్ పోటీ పడగా మూడు టీమ్స్ విజేతలుగా నిలవడం జరిగింది. కబ్బడి పోటీ లో గెలిచినవారు మొదటి బహుమతి 15000రూపాయలు ఉద్దేహాల్, రెండవ బహుమతి 10000 రూపాయలు గోడిసెలపల్లి, మూడవ బహుమతి 5000 రూపాయలు మురడి కబడ్డీ పోటీలో గెలిచారు. ఈ బహుమతులను రాళ్ల తిమ్మారెడ్డి సొంత నిధులతో ఆయన అందించారు. విజేతలకు రాయదుర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి బహుమతులు ప్రధానం చేసారు. మూడు సంవత్సరాలు నుండి కబ్బడి పోటీలు నిర్వహించినందుకు యువతను ప్రోత్సహించినందుకు క్రీడాకారులు జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డికి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ బండి రామక్రిష్ణ రెడ్డి, వైస్సార్సీపీ శ్రేణులు బండి బీమారెడ్డి, పక్కిర్ రెడ్డి, ఆర్.రామాంజినేయులు, మర్తల తిప్పేస్వామి, ఆర్ రమేష్, ముక్కల సుధాకర, కే.నవీన్, రూపేష్, కే రాము, నాయకులు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీలోకి రాయలసీమ బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు బళ్లారి వెంకట్రాముడు

## సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా రాయలసీమ బలిజ సంఘం నేతలు వైసీపీకి జై కొట్టారు. బలిజ సంఘం కీలక నేత, రాయలసీమ బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు బళ్లారి వెంకట్రాముడు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్‌సీపీలో చేరారు. బళ్లారి వెంకట్రాముడుతో పాటు తిరుపతయ్య, సుబ్బరాయుడు, చలపతి, శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, ఎస్సీ యువజన నేత జానీ, రాయల్ నగర్ వెంకటేషు, ఏఎస్ఆర్ నగర్ మాగయ్య తదితరులను ఎమ్మెల్యే అనంత వైసీపీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం కోసం పనిచేస్తామని బళ్లారి వెంకట్రాముడు తెలిపారు. వైఎస్ జగన్ సంక్షేమ పాలన అందిస్తున్నారని, అనంతపురం నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ అనంత విజయం ఖాయమని చెప్పారు. కార్యక్రమంలో అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్,వైసీపీ నేత గుజరీ వెంకటేష్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు నాగేంద్ర, అమర్, సత్తెన్న, జగన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణు, రాయల్ మనోజ్, మనోజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయని టిడిపి జిమ్మిక్కులు

## వైసీపీలో చేరిన కుడేటి కుటుంబీకులు

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అనంతపురం రూరల్ పంచాయతీ లో టీడీపీ నేతల జిమ్మికులు బెడిసికొట్టింది.బలవంతంగా కండువాలు కప్పి టీడీపీ లో చేరినట్లు ప్రచారం చేసుకున్నారు.టీడీపీ ప్రచారాన్ని తిప్పికోట్టుతూ వారంతా తిరిగి వైసీపీలో చేరి పార్టీ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతపురం రూరల్ పంచాయతీ మాజీ సర్పంచ్ కుడేటి చేన్నమ్మ తోపాటు సీనియర్ నేత నరసింహులు, వార్డ్ మెంబర్ గోపాల్,విశ్వనాథ్,మహేష్,.మోహన్ ,నరేష్ లు ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు.వారికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతపురం నగరంలో టీడీపీ నేతల జిమ్మికులు,కుట్రలు చెల్లవని కుడేటి కుటుంబీకులు వైసీపీలోకి తిరిగి వచ్చి నిరూపించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ అభూ సాలెహ, వైసీపీ సీనియర్ నేతలు మహనంద రెడ్డి,సుబ్బారెడ్డి, భీమి రెడ్డి, చిన్నా, శ్రీనివాసులు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న అమిలినేని కుటుంబం

## ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**అనంతపురం జిల్లా కంబదూరు మండలంలోని తిప్పేపల్లి, నూతిమడుగు, సివి తాండ గ్రామాలలో తెలుగు దేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, సోదరి రాధా మాధవి కుటుంబ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కనీసం గ్రామాలలో కనీస వసతులు కూడా కల్పించకుండా కల్పించలేదని, తాగు నీరు, వీధి బల్బులు కూడా వేయించకుండా ఉన్నారంటే మరి గ్రామాల పరిస్థితి ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





# నీచ రాజకీయాలకు కేరాఫ్ తోపుదుర్తి కుటుంబం

## అధికారంలోకి రాగానే మా తొలి ప్రాధాన్యం పేరూరు డ్యామే

## ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత హామీ

## కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో కొనసాగిన వలసలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఒక మనిషి అనే వాడు నీటి విషయంలో రాజకీయాలు చేయడని... కానీ వైసీపీ నాయకులు మాత్రం నీటి విషయంలో పార్టీలు చూస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, చందమూరు, చిన్నపల్లి, హరియాన్ చెరువు గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలకు వెళ్లిన పరిటాల సునీకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల పూల వర్షం మధ్య రోడ్ షో సాగింది. మరికొన్ని చోట్ల ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ.. ఈ ఐదేళ్లలో ఎంతటి దారుణమైన పరిస్థితులు ఉన్నాయో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ప్యాదిండి గ్రామంలో ఒకప్పుడు పరిటాల రవి కాలనీ నిర్మించారని గుర్తు చేశారు. ఆతర్వాత గ్రామంలో చిన్న అభివృద్ధి కూడా చేయలేదని.. ఒక్కరికి కూడా హౌస్ సైట్స్ ఇచ్చిన దాఖలాలు కూడా లేవన్నారు. అందుకే టీడీపీ అధికారంలోకి వచ్చాక.. ఇక్కడ ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. మరోవైపు ఈ గ్రామంలో చాలా మందిని వైసీపీ నాయకులు తీవ్రంగా హింసించారని.. కేసులు పెట్టి.. స్టేషన్లలో కొట్టినా.. నాయకులు ఎవరూ వెనక్కు తగ్గకుండా టీడీపీతోనే ఉన్నారని గుర్తు చేశారు. వీరందరికీ తగిన ప్రాధాన్యం ఉంటుందని సునీత స్పష్టం చేశారు. మరోవైపు రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని చెప్పి.. అదే నీటిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేశాడని ఆరోపించారు. పరిటాల కుటుంబం ఇలాంటి రాజకీయాలకు ఎప్పటికీ దూరంగా ఉంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మా తొలి ప్రధాన్యత పేరూరు డ్యాంకు నీరందించడమేనని స్పష్టం చేశారు...

### వైసీపీలో ఉండి మీరు ఏం సాధించారు.. ఆలోచించండి

2019ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో కొంత మంది వైసీపీ నాయకులు భుజాన వేసుకుని ప్రకాష్ రెడ్డిని గెలిపించారని.. కానీ వారికి ఎలాంటి న్యాయం జరిగిందో ఒకసారి ఆలోచించుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. నియోజకవర్గంలో కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలనుంచి 60 కుటుంబాల వైకాపా గ్రామ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019లో చాలా మంది వైసీపీ నాయకులు చేసిన తప్పును తెలుసుకున్నారన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని చెప్పారు. ప్రకాష్ రెడ్డిని సొంత ఖర్చులతో గెలిపించి మీరు సాధించింది ఏంటని ప్రశ్నించారు. కనీసం మిమ్మల్ని నమ్ముకున్న వారికి న్యాయం చేశారా.. కనీసం మీరు ఒక్కపనైనా చేసుకున్నారా అన్నది ఆలోచించుకోవాలన్నారు. అందుకే అలాంటి పార్టీలో ఉండటం కంటే తెలుగుదేశం పార్టీలో గౌరవంగా ఉండవచ్చని సూచించారు. పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. కనగానపల్లి మండల కేంద్రానికి చెందిన అంకే అక్కులప్ప, అంకే గోపాల్, అంకే సురేష్, అంకే మురళి, అంకే జ్యోతి, అంకే అజయ్, అంకే వెంకటరాముడు, భోగం రాజు, ఓబిలేసు, మాదాపురం దుర్గన్న, బంగారు మురళి, పుట్ట పిండ్యాకు నాగన్న, వడ్ల లక్ష్మీదేవి, వడ్ల దస్తగిరి బాబు, అంకే మనోరమ, అంకే నాగలక్ష్మి, యనమల నరసింహులు తదితరులు, స్థానిక సర్పంచ్ పరిమళ రామకృష్ణ ఆధ్వర్యంలో మరియు కే.ఎన్.పాళ్యం గ్రామానికి చెందిన మామిళ్ల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్ రెడ్డి, చిన్నపల్లి ముత్యాలప్ప, పూజారి గంగన్న, లావు పోతన్న, హనుమంతరాయుడు, పూజారి ఓబులేసు, పులుసు లలిత, హెచ్.నాగేంద్ర, అంకే బొమ్మన్న, ఎరుకల ఆంజనేయులు, ఎరుకల వేణు, టపాల అక్కులప్ప, టపాల సుధాకర్, నాగార్జున, సద్దల శివన్న, సద్దల రాజన్న, ఆకుల హనుమంతరాయుడు, అనిల్ కుమార్, హరి తదితరులు మరియు చెన్నేకొత్తపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బి.ఓబుళపతి, ఎం.ఏ.ఓబులేసు, వై.ఏ.సుబ్బరాయుడు, ఏ.సునీల్, పి.తేజ, ఎస్.ఓబులేసు, పీ.వీ.చిన్న నాగయ్య, పి.భాస్కర్, కే.శివ, మన్నీల ఓబుళపతి, కే.లక్ష్మి, సి.పెద్ద ముత్యాలు, బి.నందా, కే.సుధారాణి, బి.నవీన్, బి.ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# అనంతలో ఐక్యవేదిక అంతర్గత సమావేశం విజయవంతం..

## ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**





అనంతలో విజయవంతమైన ఐక్యవేదిక అంతర్గత సమావేశానికి హాజరైన వారు..

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య వేదిక ఉమ్మడి అనంతపురం జల్లా కేంద్రంలో జరిగిన సమావేశాన్ని విజయవంతం చేసిన ఉద్యోగులం దరికీ ధన్యవాదాలు చెబుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుం టామని ఉద్యోగుల పక్షాన్ని నిలబడతామని ఉద్యోగ కుటుంబాల అంతర్గత సమావేశం నిర్వహించుకోవడానికి రాజ్యాంగం మనకు హక్కును కల్పించిందని దీనికి ఎలాంటి అనుమతులు అవసరం లేదని సభ్యులం దరూ గ్రహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ దాదాపుగా 25 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్న బకాయిలను ఉద్యోగులకు ఏ విధంగా రాబోయే రోజుల్లో చెల్లిస్తారో అనే స్పష్టత ఉద్యోగులకు తెలియాల్సిన అవసరం ఉందని, ఇన్ని వేల కోట్లు బకాయిలుగా పేరుకుపోతున్నా ఉద్యోగ సంఘాలు ఎవరూ కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇలా ప్రతి సంవత్సరం కరవుభత్యం, పిఆర్సి ఇతర బకాయిలన్నీ పేరుకుంటూ పోతే ఎప్పుడు చెల్లిస్తారు.. ఎలా చెల్లిస్తారో అనే అయోమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఆవేదనలో ఉన్నారని పేర్కొన్నారు. పిఆర్సి కమిటీ వేసి దాదాపు సంవత్సరం అవుతున్న వచ్చే ప్రభుత్వం మెరుగైన పిఆర్సి ఉద్యోగులకు ఇవ్వాల్సిన అవసరం ఉందని గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న పిఆర్సి బకాయిలు అలాగే ఉంటూ వీటిని ఉద్యోగుల రిటైర్మెంట్ నాటికి ఎలాంటి వడ్డీ చెల్లించకుండా ఇస్తామని పేర్కొనటం ఆర్థికంగా ఉద్యోగులను ఇబ్బంది పెట్టడమే అన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు కొన్ని వేల కోట్ల కరవు భత్యం బకాయిలు చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయని 90 శాతం క్యాష్ గా చెల్లించాల్సిన బకాయిలు సిపిఎస్ ఉద్యోగుల నేరుగా చెల్లించాల్సి ఉండగా వీటికి సంబంధించి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఇంకా చెల్లించక పోవడం బాధాకరం అన్నారు. ఆర్టీసి ని ప్రభుత్వంలో విలీనం చేసిన అనంతరం ఎదురైనా విలీన సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని పేర్కొన్నారు.

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నోషనల్ ఇంక్రిమెంట్ లు ఇవ్వాల్సి ఉందన్నారు. సర్వీస్ రెగ్యులరైజేషన్ ఆలస్యం అయినందున ప్రతీ ఉద్యోగి 9నుండీ 10నెలల జీతం పెండింగ్ లో ఉందని వివరించారు.మూడు దశాబ్దాలుగా ఎలాంటి సర్వీస్ రూల్స్ లేకుండా పదోన్నతులు కోల్పోతున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వాల అలసత్వం కారణంగా అన్యయానికి గురవుతున్నార న్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ విషయం లో ప్రత్యామ్నాయాలు ఆలోచించాలన్నారు.కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ , కంటింజెంట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య వేదిక కృషి చేస్తామన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర కో చైర్మన్ కరణం హరికృష్ణ, సెక్రటరీ జనరల్ బాజీ పఠాన్, ఉపాధ్యక్షులు రవీంద్ర బాబు, రమేష్ కుమార్, పాపా రావు,కేదారేశ్వర రావు, అబ్దుల్ రజాక్,ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాసరావు,అనంతపురం జిల్లా చైర్మన్ గోపి కృష్ణ , సత్య సాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,కార్యదర్శులు మహేశ్వర రెడ్డి, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి ప్రజా ప్రతినిధిగా సేవ చేసే అవకాశం కల్పించండి

### – ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజా ప్రతినిధిగా సేవ చేసే అవకా శం కల్పించాలని ప్రజలను వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ అహ్మద్ ఓటర్లను కోరారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో పట్టణ అధ్యక్షులు జలాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ తాను పుట్టిన నా సొంత ఊరు (కదిరి) కొంతైనా ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో ఎన్నికల బరిలో నీకు చానని.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ భవిష్యత్తు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. నా సంకల్పానికి తోడు సీఎం జగనన్న ఆశీ స్సులు ఎక్కువగా ఉన్న కదిరి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి నాకు మంచి అవకాశంగా భావిస్తానన్నారు. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకు పోవడంతో పాటు మీకు నిత్యం అందు బాటులో ఉంటూ మీ కష్టసుఖాలలో పాలు పంచుకుంటాను. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా , హిందూ పురం పార్లమెంటు ఎన్నికల పరిశీలకులు వజ్రభా స్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పరికి సాధిక్ భాషా, వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, మాజీ సమన్వ యకర్త ఎస్ఎండి ఇస్మా యిల్, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీఖాన్, పార్టీ యువ నాయకుడు ప్రణీత్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికలలో సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### – అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికలలో సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అమి త్ బర్దర్ ఆదేశాల మేరకు అనం తపురం 1 వ పట్టణ పోలీసు స్టేషన్లో సి.ఐ వి.రెడ్డెప్పతో కలిసి ఈరోజు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీ టర్లను స్టేషన్ కు పిలిపించి ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలని... పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లపై ప్రత్యేక దృష్టి : అనంతపురం డీఎస్పీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అనంతపురం డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్ లతో కలిసి విజిట్ చేశారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రణాళికాబ ద్ధంగా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సి.ఐ లను ఆదేశించారు.

## తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్..

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలో ఎండాకాలం కావడంతో పలు కాలనీలలో విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, పైపులు ఏర్పాటు చేయడం తదితర వాటిని సమ స్యలను గుర్తించి ఎప్ప టికప్పుడు మరమ్మ తులు చేయిస్తూ ప్రజల ప్రజల నీటి సమస్య లేకుండా చేస్తున్నట్లు నల్లమాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ రమావత్ భారతి భా యి తెలిపారు. నల్లమాడలో మక్కా మసీద్, నల్లమాడ క్రాస్, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోనూ తది తర ప్రాంతాలలో మర మతులకు గురి కావ డంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు గురికాకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరిం చుతున్నట్లు ఆమె తెలిపారు. అసలే ఎండాకాలం కావడంతో మంచినీటి సమస్య ఉన్నట్లు ప్రజలు తెలియజేస్తే వెంటనే స్పందించి మరమ్మతులు చేయిస్తున్నట్లు తెలిపారు. కొన్ని బోరుబావులలో నీటిమట్టం తగ్గిపోవడంతో ఇతర బోరు బావులు నుంచి పైప్ లైన్లు ఏర్పాటు చేసి నీటి సమస్య తీరుస్తున్నట్లు తెలిపారు. నిధు లు లేకపోయినా సమస్యలు పరిష్కరి స్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తాగు నీటి సమస్య పరిష్కారం పట్ల ప్రజల కృతజ్ఞతలు తెలుపు తున్నారు.



## జగనన్నను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచాడు

### – రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించండి – ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

**కదిరి, మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి మాయమాటలకు మోసపోయి అందల మెక్కించారని, ముఖ్యమంత్రి అయ్యాక ఆయన నిజ స్వరూపం బయటప డిందని, ఎన్నికల్లో మళ్లీ తప్పు చేయ కుండా జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు సూచించారు. ఆదివారం నంబుల పూలకుంట మండలం బలిజపల్లి పంచాయతీ లోని కొత్తమిద్ది, శీలం వారిపల్లి, గోవిందువా రిపల్లి, సారగుండ్ల పల్లి, బలిజపల్లి, కమ్మలవారి బురుజు, నల్లగుట్ల పల్లి తాండ, గొల్లపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట విస్తృతంగా ప్రచారం నిర్వహిం చారు. ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట కు గ్రామ గ్రామాన హారతు లతో మహిళలు స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలుగు దేశం పార్టీని గెలిపిం చాలని ఓటర్లను కోరారు. వైసీపీ ప్రభుత్వం లో వ్యవస్థ లన్నీ నిర్వీరమ య్యాయని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, మన భవిష్యత్తును.. మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ఎన్నికల్లో టిడిపిని గెలిపించమని ముఖ్యమంత్రిగా చంద్రబాబుని



చేసుకోవడం ద్వారా రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి బాటలోకి తీసుకొ స్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. అందుకే మే 13న జరిగే పోలింగ్ లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను కదిరి ఎమ్మెల్యేగా గెలిపిం చాలని ఓటర్లను కంది కుంట వెంకటప్రసాద్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు, శ్రీరాములు నాయుడు, వంకమద్ది నరసింహులు, దండే రవి, సుధాకర్ రెడ్డి, ఉమేష్ యాదవ్, టిడిపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం

### – మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసులరెడ్డి

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం లోని కటారుపల్లి పంచాయతీలో ఆదివారం మండల వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివా సరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్‌బాషా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతాలతో పాటు రాజకీయాలు చూడకుండా రాష్ట్ర ప్రజలందరికీ సంక్షే మాన్ని పంచిపెడు తున్న సీఎం జగనన్న తోనే సామాజిక న్యాయం సాధ్యమ వుతుందన్నారు. కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాస్ రెడ్డి కటారుపల్లి పంచా యతీలోని జురుకువా రిపల్లి, నల్లసానివా రిపల్లి,కటారుపల్లి క్రాస్, మాలపల్లి,కటారుపల్లి గ్రామాల నందు మండ ల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఓటర్లతో మాట్లాడుతూ.. 2014లో కలిసున్న పుడు ఒక మాట 2019లో విడిపోయిన పుడు మరొక మాట మాట్లాడే రెండు నాలుకల ధోరణి కలిగిన కూటమి సభ్యుల కుట్రలను తిప్పి కొట్టాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికలలో అధికారం కోసం అడ్డ దారులు తొక్కుతూ సీఎం జగనన్నపై చేసిన హత్యాయత్నానికి పాల్పడిన తెలుగు దేశం పార్టీ నాయకు లకు తగిన



బుద్ధి చెప్పాలని కోరారు. నిరుపేదలకు అండగా నిలబడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఎదుగుతున్న జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని వారికి సూ చించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్ర రెడ్డి , రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, జేసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎస్.జె బావుద్దీన్, కృష్ణారెడ్డి మండల ఆర్బికే చైర్మన్ వై.వి శంకర్ నాయుడు, డీలర్ రమణారెడ్డి, డాక్టర్ వేమయ్య,వైయస్ఆర్సీపీ మండల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షుడి నుండి బి ఫారం అందుకున్న ఈరలక్కప్ప

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నియోజక వర్గ వైకాపా అభ్యర్థి ఈరలక్కప్ప వైకాపా జిల్లా అధ్యక్షుడు నవీన్ నిశ్చల్ నుండి బి ఫారం ను అందుకు న్నారు.హిందూపురం వైకాపా పార్టీ కార్యాలయంలో నవీన్ నిశ్చల్ చేతులమీదుగా ఈ బీఫారంను ఈరలక్కప్ప ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ సమన్వయంతో నియోజకవర్గంలో అందర్నీ కలుపుకొని విజయకేత నం ఎగురవేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ నమ్మకంతో అయితే ఈ రలక్కప్పకు టికెట్ కేటాయించారో ఆ నమ్మకాన్ని స్థానిక నేతలు అందరూ కూడా సమిష్టితో గెలిపించు కోవాలని తద్వారా మడకశిర నియోజ కవర్గ అభివృద్ధికి ముఖ్య మంత్రి ప్రత్యేకంగా చొరవ చూపిస్తారని కూడా ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు రాష్ట్ర సం యుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శివకుమార్,రొల్ల జడ్పిటిసి నియోజకవర్గ ఇన్చార్జ్ అనంతరాజు ఆగలి స్టూడియో శ్రీనివాసులు పాల్గొన్నారు.



## కందికుంట గెలుపునకై ఇంటింటా ప్రచారం

గాండ్లపెంట, మేజర్ న్యూస్ : 20 సంవత్సరాలుగా కదిరి ప్రజలకు అండగా ఉంటూ.. ప్రజాసేవ లో కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారని వచ్చా ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలిపిం చాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మండలంలోని జీనుల కుంట పంచాయతీ పరిధిలో జీనులకుంట, వలసవాండ్లపల్లి ఇతర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించాలని గ్రామాల వాసులను కోరారు. సందర్భంగా అని టిడిపి ప్రతినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. మండల కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి, అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి, బూత్ కన్వీనర్ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ గంగరాజు, ఎంపీటీసీ జయ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ చిరంజీవి, సర్పంచులు శివప్ప నాయుడు, చంద్ర, గజ్జల సిద్ధార్థ రెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, వైస్ సర్పంచ్ లక్ష్మి, నరసారెడ్డి , రంగ స్వామి రెడ్డి, రంగధామిరెడ్డి, దొనకొండ ఆనంద్, శేఖర్, బాబాసాబ్, బత్తల నాగేశ్వర, మధు, బోర్ వెల్స్ రవి, ఐటిడిపి పవన్, బాబ్జిన్ నాయకు లు పాల్గొన్నారు.



# ఎన్డీఏ కూటమి గెలుపుతో పేదల జీవితాల్లో ఆనందం

**-ప్రతి పేద కుటుంబాన్ని ధనిక కుటుంబంగా మార్చడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం**
**-పరిధి దాటి విధులు నిర్వర్తిస్తున్న వాలంటీర్లు**



**ధర్మవరం మేజర్ న్యూస్..** బాబు షూరిటీ భవిష్యత్తుకుదిగ్యారంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రతి పేద కుటుంబం వద్దకే వెళ్లి అందించడమే ఎన్డీఏ కూటమి ముందున్న ప్రధాన లక్ష్యమని సూపర్ సిక్స్ పథకాల లబ్ధి ద్వారా ప్రతి పేద కుటుంబంలో ఆనందం వెల్లి విరియబోతోందని ఎన్డీఏ కూటమి నాయకులు పేర్కొన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తుకుదిగ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో గల22,23 వ వార్డులలో గల యాదవవీధి,సాయి నగర్ కాలనీలలో ఎన్డీఏ కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీలో గల సూపర్ సిక్స్ పథకాలను ప్రతి కుటుంబానికి వివరిస్తూ, హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీకే పార్థసారధి గారిని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గార్లను ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం పట్టణంలో ఎటువంటి అభివృద్ధి చేపట్టలేదని ఎన్నికలకు ముందు హడావిడిగా అక్కడక్కడ సిసి రోడ్లు వేయడం చూస్తే వారిలో కచ్చితంగా భయం కనపడుతోందని అందువల్లే వార్డులో అక్కడక్కడ సిసి రోడ్లు వేస్తున్నారని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధర్మవరం పట్టణంలో గల అన్ని ప్రాంతాల్లో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని వారి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ధనిక కుటుంబంగా మార్చడమే మోడీది చంద్రబాబుది పవన్ కళ్యాణ్ ల లక్ష్యమని అందుకు అనుగుణంగానే వచ్చే ఐదేళ్లలో రాష్ట్ర స్థితిగతులను మార్చేందుకు పక్కా ప్రణాళికతో కూటమి నాయకులు ముందడుగు వేస్తున్నారని ఈ సందర్భంగా కూటమి నాయకులు అన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి కొంతమంది వాలంటీర్లు వైసిపి నాయకులు వెంబడి తిరుగుతూ ఓటర్ లిస్టు పట్టుకుని ఓటర్లను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కచ్చితంగా వైసీపీకి ఓటు వేయాలని బెదిరింపు ధోరణితో మాట్లాడుతున్నారని అటువంటి వాలంటీర్లను అందరినీ గుర్తించడం జరిగిందని, వాలంటీర్లు తమ విధులు కాకుండా వైయస్సార్ పార్టీ విధులు నిర్వర్తిస్తే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని నియోజకవర్గంలో ఉన్న వాలంటీర్లకు ఎన్డీఏ కూటమి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ తం కాటమయ్య, పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది, బొట్టు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సత్య కుమార్‌కు మద్దతుగా ఏకమవుతున్న చేనేతలు

**-అభ్యర్థికి సంపూర్ణ మద్దతు పలికిన సంద రాఘవ**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం ఎన్డీఏ బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు అన్ని వర్గాల నుంచి మద్దతు రోజురోజుకు పెరుగుతోంది. నియోజకవర్గ వ్యాపితంగా చేనేతలు ఆ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సైతం సత్యకుమార్ యాదవ్ కు తమ సంపూర్ణ మద్దతును తెలుపుతున్నారు. దీంతో ప్రత్యర్థి శిబిరంలో ఆందోళన మొదలవుతోంది. మొదటిసారిగా బీసీ కులానికి అవకాశం దక్కడంతో ఈ అవకాశాన్ని ఎలాగైనా సద్వినియోగం చేసుకోవాలని అన్ని వర్గాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు సైతం ముందుకొస్తున్నారు. తాజాగా చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన ప్రముఖ చేనేత వ్యాపారి, ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రధాన అనుచరుడు గా ఉన్న సంద రాఘవ అభ్యర్థి విజయం కోసం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అంతేకాకుండా అభ్యర్థి విజయం కోసం ఆయన వెంట తిరుగుతూ ఓటర్లను ఆకర్షించడంలో తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. సత్య కుమారును గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో నెలకొనడం శుభపరిణామంగా భావించవచ్చు. సత్య కుమార్ కు రోజురోజుకు మద్దతు పలికే వారి సంఖ్య పెరుగుతుండడంతో ఆ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెల్లిపుకుతోంది. ధర్మవరం నియోజవర్గంలో రాజకీయంగా భారీ మార్పులు చేసుకుంటున్నాయన దానికి నిదర్శనం సత్య కుమార్ యాదవ్ కూడా అందరితో కలిసిపోవడం పార్టీ పరంగా ప్లస్ పాయింట్ గా మారుతుంది.

## తెదేపా అభ్యర్థి సవితమ్మను గెలిపించండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులు హిందూపురం ఎంపీ బికే పార్థసారథిని పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను గెలిపించాలని రొద్దం మండల కన్వీనర్ నరహరి సీనియర్ నాయకులు మాధవ నాయుడు, నరసింహులు, ఈ చిన్నప్పయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని చినమంతూరు, నల్లూరు, కల్లుకుంట, దందేపల్లి, గ్రామాలలో నాయకులు ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల పై ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సి హరీష్, వాల్మీకి చంద్ర, వీరాంజనేయులు, పవన్, రామాంజనేయులు, వెంకటేశు, నరేష్, చిన్నమంతూర్ పవన్ తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఫాం అందుకున్న మంత్రి ఉషశ్రీ శరణ్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ పట్టణంలోని తన కార్యాలయంలో వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయ ప్రతినిధి పృథ్వి రెడ్డి మంత్రి ఉష చరణ్ కు ఆదివారం నాడు తన కార్యాలయంలో బీఫారం అందజేశారు. ఇప్పటికే ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసిన ఉషశ్రీ చరణ్ ఈ నెల 25న భారీ ఎత్తున నామినేషన్ దాఖలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

## పథకాలు పొందాలంటే జగన్ సీఎం కావాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలకు నిర్విరామంగా అందిస్తున్న పథకాలు మళ్లీ అర్హులు పొందాలంటే జగన్ సీఎం కావాలని తొమ్మిదవ రోజు ప్రచారంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. బాలాజీ నగర్ తదితర వీధులను కలియ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి మరియొకతూరి మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హులకు సక్రమంగా అందుతాయని, అందుకోసం ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రచారంలో వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి. సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహామూర్తి, సోమందేపల్లి మండల వైస్ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబాలప్ప, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి 50 కుటుంబాలు చేరిక



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలం లోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీ పార్టీలోకి చేరిన సుమారుగా 50కుటుంబాలను చరణ్ రెడ్డి సమక్షంలో సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై మరోసారి వైసిపి ప్రభుత్వం వస్తేనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని భావించి తెలుగుదేశం పార్టీ వీడి వైసీపీలోకి చేరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవిత ప్రభాకర్, ఎంపీటీసీ మారుతి రెడ్డి, వనంపల్లి సర్పంచ్ మంజునాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, నాయకులు సింగారెడ్డి, చెర్లోపల్లి మారుతి రెడ్డి, పరిగి సర్పంచ్ లక్ష్మీ శివశంకర్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ పథకాల రథసారథి జగన్మోహన్ రెడ్డి

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని 18వ వార్డులో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ తరుపున ఎన్నికల ప్రచారంను ఆదివారం సీనియర్ వైసిపి నాయకులు జయ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి ఉషాశ్రీ చరణ్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తిరిగి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటింటికి అందాలంటే జగనన్న ను ముఖ్యమంత్రిని చేసుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్పర్సన్ ఉమర్ ఫరూక్, వైస్ ఛైర్పర్సన్ సునీల్, సింగిల్ విండో చైర్మన్ సల్లా సూర్యప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ లు సుధాకర్ రెడ్డి, గణేష్, బోయ బాబు, తయూబ్, భాస్కర్ నాయక్, శేషాద్రి, టౌన్ కన్వీనర్ నరసింహ, వెంకటేష్ నాయకులు శంకర్ రెడ్డి, నిషార్, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మా సంపూర్ణ మద్దతు ఎన్డీఏకే

**-ఆత్మీయ సమావేశంలో పాల ఏకీల కులస్తులు**

**ధర్మవరం మేజర్ న్యూస్.**



పాల ఏకిల కులస్తులంతా ఐకమత్యంగా బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను గెలిపించుకుంటామని పాల ఏకిల కులస్తులు పేర్కొన్నారు. ఆదివారం ధర్మవరం పట్టణంలోనీ బిజెపి కార్యాలయంలో పాల ఏకిల కులస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో అనంత ఉమ్మడి జిల్లాలోని ఎన్డీఏ అభ్యర్థుల కు వచ్చే ఎన్నికలలో వార గెలుపు కోసం ఐక్యంగా కృషి చేస్తామని ఆత్మీయ సమావేశంలో ప్రకటించారు. సెంట్రల్ జోన్ లో ఉన్న (ఓబీసీ) ని బి సి- ఎ గా మార్చాలని సత్య కుమార్ ని కోరారు. మన ప్రభుత్వం అధికారం లోనికి రాగానే వెంటనే ఈ సమస్యని తీరుస్తానని హామీ ఇచ్చాడు. పాల ఏకిల సంఘం జిల్లా అధ్యక్షులు అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం సాధికార అధ్యక్షులు చిదంబరి దొర,మాజీ జెడ్పిటిసి శాలిని, అనంతపురం పార్లమెంటు గౌరవ అధ్యక్షులు గడ్డం ప్రకాష్ కుందుర్పి మండలం బిజెపి అధ్యక్షులు వెంకటేష్ లక్షణమూర్తి పోతుల నాగేపల్లి టిడిపి నాయకులు నారాయణస్వామి,రవీంద్ర నాయుడు మంజునాథ్,జయరాం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీఫామ్ అందుకున్న ఎంపీ అభ్యర్థి బికే, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

**పెనుగొండ, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి, పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మలు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉండవల్లి నివాసంలో బీఫారం అందుకున్నారు.



# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు మద్దతుగా నాయకుల ప్రచారం..



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలోని నిజాం వలి కాలనీలోని 15వ వార్డులో ఆదివారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ మద్దతుగా టిడిపి టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు కేఎస్ బాహావుద్దీన్, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. భాగంగా సైకిల్ గుర్తుపై మీ ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటను గెలిపించాలని.. ఇంటింటికి తిరిగి ప్రచారం కొనసాగిం చారు. సందర్భంగా నే టిడిపి ప్రభుత్వం అధికారం చేపడితే అమలుచేసే సూపర్ సిక్స్ హామీలపై ప్రజలకు నాయకులు వివరించారు. 15వ వార్డ్ ఇంచార్జ్ హైదర్, మున్సిపల్ కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కృష్టప్ప, ఎం ఎన్ ఫయాజ్ అలీ ఖాన్, మాజీ కౌన్సిలర్ కటికిపిల్ల ఖాదర్ బాషా, ఆయూబ్, జిలాన్, జనసేన నాయకుడు లోకు, బిజెపి నాయకుడు నందిసెట్టిబాబు, నాయకులు చాంద్ బాషా, సయ్యద్ బాషా, అక్రమ్, ఇమాములు, బాబా, అలీ, బాబజాన్, మంగి బక్షు, షాకీర్, సుల్తాన్, బాబావలి, డంకనా చారి, మహిళ నాయకు రాలు రమణమ్మ, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని దిగవచెరువుపల్లి గ్రామంలో పిడుగు పడి ఆకుల వీరప్ప 65 అక్కడికక్కడే మృతి చెందారు. మేకలు మేపుతూ జీవనం సాగించే వీరప్ప యధావిధిగా శనివారం మేకలు మేపడానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి మేకలను ఇంటి వద్ద తోలి బస్టాండ్ సమీపంలో గల మర్రిచెట్టు వద్దకు వచ్చి నిలబడగా అప్పుడే గాలివాన మొదలై చెట్టుపై పిడుగు పడడంతో వీరప్ప అక్కడికక్కడే చెం దినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పుట్టపర్తి తాసిల్దార్ కు పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తిప్పయ్యగారిపల్లిలో ఘనంగా మారమ్మ జాతర..



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పయ్యగారి పల్లిలో నూతనంగా నిర్మించిన మారెమ్మ దేవాలయం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం జాతర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. పురాతన కాలము నాటి మారె మ్మ ఆలయాన్ని గ్రామ స్తులు జీర్ణోద్ధరణ పను లు నిర్వహించి నూతన ఆలయాన్ని ఏర్పాటు చేసి వేద పండితుల ఆధ్వర్యంలో పూజల నిర్వహించారు. తొలిత ప్రతి ఇంటి నుంచి మారెమ్మ అమ్మవారికి బోనము గంపతో మహిళలు ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి పూజలు చేశారు. ప్రతి కుటుం బంలోనూ బంధు మిత్రులతో అమ్మవా రికి నైవేద్యం సమ ర్పించి పూజల నిర్వ హించారు. ఈ సంద ర్భంగా నే వివిధ రాజకీ య పార్టీలకు నాయ కులకు కూడా మారెమ్మ అమ్మవారిని దర్శిం చుకుని పూజల నిర్వహించారు. విందు భోజనాలతో గ్రామం మొత్తం కిటకిటలా డింది. దీంతో నూతనంగా నిర్మించిన మారెమ్మ ఆలయం అంగరంగ వైభవంగా విద్యుత్ లైట్ల కాంతులతో మిరమిట్లు గొలిపింది. గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండి అందరూ సుఖశాంతు లతో ఉండాలని మారె మ్మ అమ్మవారిని గ్రామస్తులు పూజిం చడం జరిగింది.

# కుమ్మరవాండ్లపల్లి ఎంపీటీసీ పుల్లయ్య టిడిపిలో చేరిక

## - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులు పుల్లయ్య తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్ల పల్లి-2 ఎంపీటీసీ సభ్యులు పుల్లయ్య కు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విసుగు పోయి తెలుగుదేశం పార్టీలోకి వలస బాటపడు తున్నారని, వారందరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా సముచితమైన స్థానం కల్పి స్తామని ఈ సందర్భం గా కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.



# టిడిపికి మరో నాయకుడు రాజీనామా

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ సమక్షంలో పార్టీలోకి చేరిక..

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణ తెలుగుదేశం పార్టీకి ఇటీవల కాలంలో పలువురు నాయకులు పార్టీని వీడి అధికార వైసీపీ పార్టీలో చేరుతు న్నారు. గత వారంలో మాజీ జెడ్పిటిసి సి.ఎస్ అబ్దుల్ రవూఫ్, తెలుగు యువత అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబ్జాన్, నేడు టిడిపి సీనియర్ నాయకులు, రెస్కో మాజీ చైర్మన్ వనం గంగిరెడ్డి వైసిపి లో చేరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశ యాలను నెరవేర్చేం దుకు నియోజక వర్గం లోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయ కులందరూ ఆ పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఆదివారం టిడిపి సీనియర్ నాయకులు రెస్కో మాజీ చైర్మన్ వనం గంగిరెడ్డితో పాటు ఆయన కుమా రుడు సాయివర్ధన్ రెడ్డిలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారి స్వగృహంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ కండువా వేసి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల నుంచి టిడిపిలో కొనసాగు తున్న నేను నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మన స్పూర్తిగా కృషిచేస్తా నన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ మాట్లాడుతూ బి.కే పార్థసారథి ముఖ్య అనుచరుడు, పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపిలో కొనసాగుతు న్న వనం గంగిరెడ్డి, ఆయన కుమారుడు సాయి వర్ధన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషం గా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల బాగోగులు పట్టించుకోని చంద్ర బాబు నాయకత్వం వదిలి జగనన్న ఆశయాలు నెరవేర్చ డానికి పార్టీలో చేరిన గంగిరెడ్డి గారికి ధన్యవాదాలు. రాబోయే ఎన్నికలలో తండ్రి కొడుకుల సహకారం మా పార్టీకి ఎంతో అవసరం, మా గెలుపునకు వారు విశేష కృషి చేయాలని కోరుతున్నాను. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకు అందాలన్నా, నిరుపేదల అభివృద్ధి జరగాలన్న సీఎం జగనన్నతోనే సాధ్యం ఆయనను రెండవసారి ముఖ్య మంత్రిని చేసుకోవ డానికి మనమందరం కృషి చేద్దామ్యాన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికలు ఇన్చార్జి పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సి పల్ చైర్మన్ పరికి షాదిక్ భాషా, వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు ఓం ప్రకాష్, బందారు మురళి, షాను, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు కులశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, కోటిరెడ్డి, సలీం నాయకులు పాల్గొన్నారు.



# నేడు కూటమి అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత స్థాయి సమావేశం

## - నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్ : టిడిపి కూటమిల అభ్యర్థుల విజయమే లక్ష్యంగా చేసుకొని సోమవారం నిర్వహించ తలపెట్టిన నియోజకవర్గ విస్తృత స్థాయిసమావేశంను విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి లు పార్టీ శ్రేణులకు పిలు పునిచ్చారు. ఈ సమావేశం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రారంభంకానున్నదని గుండుమల తిప్పేస్వామి, శ్రీనివాస మూర్తిలు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ అధిష్టానం నుండి బీఫారాలు అందుకున్న పురం పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథి, నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజులు హాజరు కానున్నారని తెలిపారు. ఎన్నికల సమరం ఆసన్నమవుతున్న తరుణంలో అభ్యర్థి మార్పు అనంతరం నిర్వహిస్తున్న కీలక విస్తృతస్థాయి సమావే శానికి తప్పనిసరిగా నియోజ కవర్గం పరిధి లోని ఐదు మండలాలు, మున్సిపాలిటీకి సంబంధించిన కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చా ర్జులు, జెడ్పిటిసిలు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీ పీలు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, జిల్లా అనుబంధ సంఘాల అధ్య క్షులు, అన్ని అనుబంధ సం ఘాల నాయకులు, కుటుంబ సాధికార సారథులు, ఉమ్మడి కూటమిల పార్టీ శ్రేణులు విశేష సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి కోరారు.



# వైసీపీ ఎంఎల్ఏ అభ్యర్థి సతీమణి ప్రచారం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మహిళా పక్షపాతి అయినా ముఖ్యమంత్రి జగ నన్నకు ఓటు వేసి మరోసారి సీఎంను చేసుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం కదిరి మున్సిపల్ పరిధి లోని 21వ వార్డులో ఇంచార్జ పి.ఎండి. షకీల్, సేగు శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను నెరవేరుస్తూ 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, సీఎం ఆశయాలు నెరవేర్చాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి వేయించి ఆయన రెండవ సారి అధికారం చేపట్టేందు కు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంగాదేవి, మాజీ చైర్మన్ వేమల ఫర్హాన ఫయాజ్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రాఘ వేంద్ర, పవన్, అరిఫ్, అ మీనుల్లా, జావీద్, అలీ, రాము, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దుద్దుకుంట సతీమణి అపర్ణ రెడ్డి ప్రచారం..

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి దుద్దుకుంట అపర్ణ రెడ్డి ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎన్ ఎనుములవారిపల్లి, కాలనీ, చంద్రాయు నిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించేందుకు ఎమ్మెల్యే సతీ మణి రాగా.. మహిళలు పెద్ద ఎత్తున గ్రామ శివారుకు చేరుకొని హారతులు పడుతూ ఘనస్వా గతం పలికా రు. ఇంటింటికి వెళ్లిన అపర్ణ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతా బాయితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు మహిళలు పాల్గొన్నారు.



# అబద్ధాలకు కేరాఫ్ జగన్..

**- ప్రజల్లోకి విస్తృతంగా సూపర్ సిక్స్ పథకాలు -హుషారుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రజలు**

**- హారతులు పడుతూ పూల వర్షం కురిపిస్తున్న ప్రజానీకం - ప్రచార కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**



**కదిరి, మేజర్ న్యూస్ :** ప్రజలకు అబద్ధాలు చెప్పడం.. మాయ మాటలతో మోసం చేయడం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నైజం అని.. ప్రస్తుత మా ఆయనను నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ ఎన్ని కల్లో గట్టిగా జగన్మో హన్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లో జగన్మో హన్ రెడ్డికి ఓటు వేసే ప్రసక్తే లేదని టిడిపి పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి తీరుతామని ఎన్నికల ప్రచారంలో ఆయా గ్రామస్తులు కందికుంట వెంకట ప్రసాద్ ఎదుట తెలిపారు. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని బాలప్ప గారి పల్లి, బాలప్ప గారి పల్లి తాండ, మత్తున గారి పల్లి, కుమ్మర వాండ్ల పల్లిలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ జోరుగా ఎన్ని కల ప్రచారం నిర్వ హించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళుతూ వైకాపా ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఎన్డీఏ కూటమి అధి కారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వివరించారు. సూపర్ సిక్స్ హామీలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయా ణం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్స రాలు నిండిన మహి ళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున అందజేసే గొప్పకార్య క్రమాలు చేపడతామని ఎన్నికల ప్రచారంలో కంది కుంట వెంకటప్ర సాద్ ప్రజలకు తెలు పుతూ ముం దుకు సాగారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకుందన్నారు. టిడిపి అధికారం చేపట్టిన తర్వాత పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చే విధంగా చొరవ తీసుకుని ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే విధంగా చంద్ర బాబు కృషి చేస్తారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశము వచ్చేవర కు నెలకు ?3,000 చొప్పున అందిస్తారన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమం కూడా చేపడతా మన్నారు. సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుంటారని ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కందికుంట వెంకట ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు కందికుంట వెంకట ప్రసాద్ ఆయా గ్రామాలలోకి రాగానే మహిళలు, టిడిపి శ్రేణులు హారతులు పడుతూ ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో తీవ్రంగా నష్టపోయా మని మరోసారి జగన్ కు ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలయి తుందని ప్రజలు తెలుపుతున్నారు. మరోసారి జగన్ చేతిలో మోస పోవ డానికి ఎవరు సిద్ధంగా లేరని, ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ కు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలు ధీమాగా తెలుపుతు న్నారు. అబద్దాలకు కేరాఫ్ జగన్ అండ్ కో అని ఎట్టి పరిస్థితుల్లోనూ వారి మాటలు నమ్మే పరిస్థితిలో మేము సిద్ధంగా లేమని ఆయా గ్రామస్తులు తెలుపుతూ ఎన్నికల ప్రచారంలో హుషారుగా పాల్గొన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో కందికుంట వెంకటప్రసాద్ ను గెలిపించుకుంటామని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలపై అవగాహన..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో స్థానిక టూటౌన్ సి.ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు జిల్లా కేంద్రంలోని క్రిటికల్ ప్రాంతాలైన నాయక్ నగర్, కృపానంద నగర్‌లలోని ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన చేశారు. ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగిం చుకోవాలని... అందుకు అవసరమైన స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని సి.ఐ సూచించారు. ఎన్నికలలో ఎలాంటి అల్లర్లు, గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు.

## వైసిపితోనే క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధి

**- నగర మేయర్ మహమ్మద్ వసీం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్టంలో వైసిపి తోనే క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధి సాధ్యమవుతోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు.నగరంలోని అరవింద్ నగర్ సిఎస్ఐ చర్చ్ బయట నగర మేయర్ మహమ్మద్ వసీం,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ లతో క్రైస్తవ సోదరులను కలసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం దేశంలో ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను అందిస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ మైనార్టీల రక్షణతో పాటు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఆయా వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూన్నారన్నారు. అనంతపురం నగరంలో సైతం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గతంలో ఎన్నడలేని రీతిలో రూ.1045 కోట్లతో నగర అభివృద్ధి చేపట్టారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు గడప వద్దకే సంక్షేమ పథకాలు అందాలన్న ,నగరం మరింత అభివృద్ధి చెందాలన్నా ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్లు కమల్ భూషణ్ ,ఇషాక్,శ్రీనివాసులు, నాయకులు లింగాల రమేష్, కుళ్లాయి స్వామి, బాలు, సతీష్,జావిద్, రఫీ, రియాజ్, థామస్,చాంద్ బాషా,జైన్ తదితరులు పాల్గొన్నారు.



## తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని క్రిటికల్ గ్రామాలలో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించారు. తాడిపత్రి మండలం వీరాపురం... పెద్దవడగూరు మండలం అప్పే చెర్ల... యాడికి మండలం కోనుప్పలపాడు గ్రామాలలో సిఐ లు లక్ష్మికాంతరెడ్డి, రోషన్, నాగార్జునరెడ్డిలు , ఆయా ఎస్సైలు, సిబ్బంది కార్డెన్ సెర్చ్ చేపట్టారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో పోలీసులు పాత ఎక్సైజ్ కేసుల్లోని నిందితులు, రౌడీషీట ర్లు, ట్రబుల్ మాంగర్స్, ఫ్యాక్షన్ నేపథ్యమున్న అనుమానితుల ఇళ్లల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. గ్రామంలో విజబుల్ పోలీసింగ్, గ్రామసభ నిర్వహించారు. పారదర్శక, ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరిం చాలని కోరారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగిం చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని... ఉల్లం ఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలియ జేశారు. అక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాల జోలికెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



## మోదీపై అభిమానంతో...
## భారత్ మాతాకి జై శాలువ తయారి

**- సత్యకుమార్‌ను శాలువాతో సన్మానించిన నాగరాజు**

ధర్మవరం మేజర్ న్యూస్ : ధర్మవరం చేనేత డిజైనర్ నాగరాజు. ఇతను ఏం చేసినా అం దులో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఇప్పటికే తన కళానైపుణ్యంతో వివిధ రకాల డిజైనింగ్తో మెప్పించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీపై తనకున్న అభిమానాన్ని డిజైనింగ్ రూపంలో చాటుకున్నారు. ధర్మవరానికి 50ఏళ్ల తరువాత జాతీయ స్థాయిలో ప్రదాన నాయకుడు మంచి వాక్ చాతుర్యం కలిగిఉండి. మోదీ, అమిత్లకు అత్యంత సన్నిహి తంగా ఉండే సత్యకుమార్యాదవ్ను ఎన్డీఏ అభ్యర్థిగా నిలపడాన్ని హర్షిస్తూ పట్టువస్త్రంపై ప్రత్యేక డిజైనింగ్ తయారు చేశారు. ఈ శాలువ బార్డర్ అంతా మోదీ, కమలం బొమ్మతోపాటు బాడి అంతా భారత్ మాతాకీ జై అనే పదాలతో కూడిన శాలువా తయారు చేశారు. ఈ శాలువాను ధర్మవరం అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమారయాదవ్ కలసి ఆ డిజైనింగ్ గురించి వివరించి ఆ తరువాత అదే శాలువాతో ఆయనను సన్మానించారు. మొదటి సారిగా బీసీ అభ్యర్థికి అసెంబ్లీ బరిలో నిలిచే అవకాశం అతిపెద్ద పార్టీ తరపున రావడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు.

## నేడు అనంత నామినేషన్‌కు తరలిరండి

**- నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ వైఎస్ఆర్సీ పీ ఎంఎల్ఏ అభ్యర్థిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్ర మానికి పార్టీ శ్రేణులు, అభిమానులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం ఎంఎల్ఏ నివాసం వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతుందని, కోర్టు రోడ్డు, టవర్ క్లాక్ మీదుగా కార్యాలయం వరకు సాగుతుం దని తెలియజేశారు.



## వైసీపీ ఎమ్మెల్యే బిఎస్ మక్బుల్ కుమారుడు ఇంటింటా ప్రచారం

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ గెలుపు కోసం ఆయన కుమారుడు బిఎస్ మక్బూల్ అఖిల్ గత వారం రోజులుగా కదిరి పట్టణంలో పలు వార్డుల్లో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం 18 వ వార్డులో బిఎస్ మక్బుల్ అఖిల్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హించగా.. ఆయ నకు వైఎస్ఆర్సిపి నాయ కులు ఘన స్వామి పలికారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగిం చారు. కదిరి ఎమ్మె ల్యేగా పోటీ చేస్తున్న బిఎస్ మక్బుల్ హమ్మద్ గెలిపించాలని కోరారు. కదిరి ప్రజల సేవ చేయడానికి ముందుకొచ్చిన బిఎస్ మక్బూల్ మరింత సేవాగుణంగా మీకోసం పనిచేస్తారని పేర్కొ న్నారు. సుదీర్ఘ అనుభవ లేకపోయినా కదిరి ప్రజల పై ఉన్న మక్కువతోనే వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారని మీ అందరి ఆశీస్సులు తప్పక ఉండాలని.. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మక్బూల్ హమ్మద్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్కే వలి, ఇమ్ము, ఇబ్రహీం, బాబా, సర్తాజ్, లడ్డు, ఖా, యన్.బావా ముద్దు, అల్తాఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ కాలనీలో త్రీటౌన్ పోలీసుల ఏరియా డామినేషన్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో స్థానిక త్రీటౌన్ సి.ఐ ధరణీ కిశోర్ ఆధ్వర్యంలో పోలీసులు జిల్లా కేంద్రంలోని క్రిటికల్ ప్రాంతమైన ఎం.జి కాలనీలో ఏరియా డామినేషన్ నిర్వహించారు. అనంతరం ప్రజలతో సమావేశమై ఎన్నికలలో ఎలాంటి అల్లర్లు, గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఉండాలని కోరారు.

## లేపాక్షి ఆలయం వద్ద ద్విచక్ర వాహనం చోరీ

లేపాక్షి మేజర్ న్యూస్:-మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పర్యాటక కేంద్రం శ్రీ దుర్గా వీరభద్రేశ్వర దేవాలయం నిత్యం భక్తులతో పర్యాటకులకు కిటకిటలాడే ఆలయం సమీపంలోని వాహనాల పార్కింగ్ స్థలం నిలపబడిన ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం నాడు చోరీ చేయడం జరిగింది. అదేవిధంగా అక్కడి నిలిపి ఉన్న మరో వాహనాన్ని తాళం తీయడానికి ప్రయత్నించి రాకపోవడంతో వదిలి వెళ్ళిపోయారు. అంతేకాకుండా గతంలో కూడా రెండు వాహనాలు చోరీకి గురి అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అయితే చోరీకి గురి అయిన వాహనం బెంగళూరు నగరానికి సంబంధించిన వ్యక్తిది కాగా ఆయన స్థానిక లేపాక్షి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే పార్కింగ్ స్థలంలో వాహనాలకు ఎలాంటి భద్రతా లేదని పర్యాటకుల ఆవేదన చెందుతున్నారు. అయితే ఆలయ సమీప ప్రదేశాల్లో గాని పార్కింగ్ స్థలంలో గాని ఎటువంటి సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల వాహనాల చోరీతో పాటు రద్దీగా ఉన్న సమయంలో భక్తుల కు సంబంధించిన అనేక విలువైన ఆభరణాలు,వస్తువులు, డబ్బులకు భద్రత కరువైందని లేపాక్షి ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, లక్ష్మి కుమారుడు గౌతమ్ రెడ్డి, కోడుమూరు సునీత, విజయ ప్రతాప్ రెడ్డి కూతురు మౌనిక పెళ్లి ఆదివారం అనంతపురం శ్రీ 7 కన్వినేషన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పెళ్లికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. నూతన దంపతులను ఆశీర్వదించిన వారిలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపీపీ పెద్దన్న, జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, కన్వీనర్ మచ్చన్న, వాల్మీకి రాష్ట్ర డైరెక్టర్ రామాంజనేయులు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచ్ రామిరెడ్డి, రమేష్, నాయకులు కర్ణాకర్, రాజగోపాల్, భాస్కర్ రెడ్డి, నరిగన్న ఎర్రిస్వామి, పూల ప్రసాద్, పాల్గొన్నారు.



## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం

### - రోడ్ షోలో తలారి రంగయ్య పిలుపు... మండలంలో పోటెత్తిన జనం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకున్నామని అనంతపురం పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య మండల ప్రజలకు పిలుపు నిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలం పరిధిలోని పది గ్రామలలో వైసీపీ నేత మాధినేని ఉమామహేశ్వ రనాయుడుతో కలిసి ఆదివారం రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. మండలానికి దేవమూలగా భావించే రుద్రంపల్లి గ్రామం లో ప్రారంభమైన రోడ్ షో బోధపల్లి, ఏనుములదొడ్డి, తేనగల్లు, ఎస్ మల్లాపురం, కరిగానిపల్లి, తూముకుంట, బెస్తరపల్లి గ్రామాల వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాదిమంది వైసీపీ శ్రేణులు స్థానికులతో కలిసి ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఎన్నికైన జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో అర్హులైన అధికారులందరికీ నేరుగా సంక్షేమ ఫలాలు అందించారని నియోజకవర్గంలో 4170 కోట్ల సంక్షేమ ఫలాల లబ్ధిదిని ప్రజలకు చేరవేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామన్నారు. తూముకుంట గ్రామంలో పలువురు వ్యక్తులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు వారం దరికీ తలారి రంగయ్య ఉమామహేశ్వర నాయుడు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తూముకుంటలో జరిగిన రోడ్ షో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మడకశిర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మాట్లాడుతూ సామాన్యులకు సైతం ఉన్నత స్థానాన్ని కల్పించడం కేవలం జగన్మోహన్ రెడ్డి కే సాధ్య మవుతుందని డబ్బు మూటలతో వచ్చిన టీడీపీ వారికి ఓట్లు వేయద్దని అందరికీ అందుబాటులో ఉండే తలారి రంగయ్య, శంకరనారాయణ ఫ్యాన్ గుర్తు కు ఓటెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సత్యనా రాయణ శాస్త్రి, జడ్పిటిసి రాధాస్వామి, మండల అధ్యక్షులు కమల నాగరాజు, ఉపాధ్యక్షులు భీం రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సింగల్ విండో అధ్యక్షులు వన్నూరురెడ్డి, జేఏసీ కన్వీనర్ రాము, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజగోపాల్, కోఆప్షన్ ముజీవుల మండలంలోని వివిధగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు వైసిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీ కోసం ఆలోచించే జగన్‌కు అండగా నిలవండి

### - వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఉరవకొండ మండలం వ్యాసాపురం, రాయంపల్లి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటిం టికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఫ్యాను గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో ప్రచార రథం పై తిరుగుతూ ఓటును అభ్యర్తించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మరో 20 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి మీ క్షేమం కోరేవాళ్ళు కావాలా లేక హామీలిచ్చి మోసం చేసేవాళ్ళు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో అమల వుతున్న సంక్షేమ పథకాలు అమలు చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే సాధ్యమని చెప్పారు. జగన్ ముఖ్యమంత్రి గా ఉంటేనే సంక్షేమం కొనసాగుతుందని వేరే ఎవరు అధికారంలోకి వచ్చిన సంక్షేమ కార్యక్రమాలు ఎత్తివేయడం తత్యం అన్నారు. నాడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు నాయుడు మోసం చేస్తే జగన్ సీఎం అయ్యాక ఒక్క డ్వాక్రా రుణమాఫీకే 25 వేల కోట్ల రూపాయలు ఇచ్చాడని వెల్లడించారు. ఇవే కాక అమ్మవడి, ఆసరా, సున్నా వడ్డీ లాంటి అనేక పథకాల ద్వారా అక్షరాల మూడు లక్షల 70 వేల కోట్ల రూపాయలు నేరుగా ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు అనేక దొంగ హామీలతో ముందుకు వస్తున్నారని పచ్చి అబద్ధాల కోరైనా చంద్రబాబును మహిళలు నమ్మవద్దని సూచించారు. అందుకే అక్కచెల్లెమ్మలు ఒకసారి ఆలోచించండి.. గతానికి ఇప్పటికి మధ్య మార్పును.. తేడాను గమనించండి..మరోమారు సిఎం జగన్మోహన్ రెడ్డి గారిని ఆశీర్వదించండి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తు కే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విశ్వేశ్వరరెడ్డి కోరారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉరవకొండ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వై. రాంపురం లో 1995-1996 పదవ తరగతి బ్యాచ్ 28సంవత్సరాలు తరువాత కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమావేశం ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు జానకి అధ్యక్షతన చాలా ఘనంగా జరిగింది. కార్యక్రమం లో ఆనాడు ఉపాధ్యాయులు, దాదాపు 60 మంది విద్యార్తిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆనాటి ప్రధానోపా ధ్యాయులు విరుపాక్షప్ప , కరి బసప్ప, కృష్ణమూర్తి, శివానంద, సుధా ఆనాటి స్మృతులను, జ్ఞాపకాలను, పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆనాటి విద్యార్థులు వివిధ రంగాల్లోఅనగా సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, అధ్యాపకులు, వ్యాపార రంగాల్లో, వ్యవసాయ రంగాల్లో, మంచి గృహిని గా స్థిరపడాన్ని చూసి ఉపాధ్యాయులు చాలా సంతోషపడ్డారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు తమ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండడం చూసి సంతోషపడ్డారు. అనంతరం ఆనాటి గురువులను విద్యార్థినీ విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో మర్రిస్వామి, రుద్రానంద,లక్ష్మి, మంజుల, నీలకంఠ, రామ దాసు, మహేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## వడ్డెర ఆత్మీయ సదస్సులో పాల్గొన్న బత్తల వెంకట రమణ




కదిరి, మేజర్ న్యూస్ : పులివెందులలో ఆది వారం మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, వైయస్ మనోహర్ రెడ్డి ల ఆధ్వర్యంలో వడ్డెర ఆత్మీయ సదస్సు నిర్వ హించగా వైసిపి నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ పాల్గొన్నారు. సదస్సులో మాట్లాడుతూ దివంగనేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి వడ్డెర కుటుంబాలకు ఒక ఆత్మీయ సంబంధం ఉండడం తో వడ్డెర్లు రాజకీయంగా ఎదగాలని అప్పట్లో మధిర, కదిరి, అసెంబ్లీ స్థానాలను కేటాయించి,4లు మున్సిపల్ చైర్మన్ లను ఇచ్చారు. తండ్రి బాటలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా మన కుల బాంధవుడు అంటూ కొనియాడారు. వడ్డెరలకు రాష్ట్రంలో4లు మున్సిపల్ చైర్మన్ లు , 1 అసెంబ్లీ స్థానాన్ని ,.టెంపుల్ చైర్మన్, ఎమ్మెల్సీ, కేటాయించి మన కులా న్ని ఒక గౌరవప్రదన్ని ఇచ్చారు. వైఎస్ఆర్ కుటుంబానికి మన వడ్డెర కులస్తులు అంద రూ మన ముఖ్యమం త్రికి ఇప్పుడు 2024 మే 13 నా జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పులివెందుల నుండి ముఖ్యమంత్రి నీ లక్ష ఓట్ల మెజారిటీ తో , ఎంపీ అభ్యర్థి వైఎస్.అవినాష్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపిస్తూ మన వడ్డెరలందరూ కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## డొనేకల్లు చెక్ పోస్టు వద్ద 4.610 లీటర్ల కర్నాటక మద్యం సీజ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు డొనేకల్లు చెక్ పోస్టు వద్ద ఎస్సై ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పోలీసులు 4.610 లీటర్ల కర్నాటక మద్యం సీజ్ చేశారు. కర్నాటక నుండీ బస్సులో అక్రమంగా తరలిస్తుండటాన్ని తనిఖీల ద్వారా గుర్తించి వివిధ బ్రాండ్లకు చెందిన కర్నాటక లిక్కర్ బాటిళ్లను పట్టుకున్నారు. అక్రమంగా మద్యం తీసుకెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## రౌడీషీటర్లకు కౌన్సెలింగ్..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం 4 వ పట్టణ సి.ఐ ఆర్. ప్రతాప్ రెడ్డి రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను స్టేషన్ కు పిలిపించి ఎన్నికల వేళ ఎలాంటి గొడవలు, అల్లర్లకు దిగరాదని సూచించారు. ప్రశాంతంగా జీవించాలని... పాత పంథా కొనసాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని కోరారు.

## వాహనాల తనిఖీలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్ మార్గ్, బుక్కరాయస ముద్రం రహదారులపై ఆదివారం నిర్వహించిన వాహనాల తనిఖీలలో పాల్గొన్న డీఎస్పీ జి.వీర రాఘవరెడ్డి, సి.ఐ వి.రెడ్డెప్పలు... ఎన్నికల వేళ డబ్బు, లిక్కర్ అక్రమ రవాణా జరుగకుండా లోతుగా వాహనాలు తనిఖీ చేయాలని సూచనలు చేశారు.

## నాన్నకు ప్రేమతో నారాయణ సేవ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నవ మాసాలు మూసికని పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పి వారిని ప్రయోజకులు చేసి సమాజంలో ఒక గుర్తింపు తెస్తున్న తల్లిదండ్రులను ఎంతోమంది వారి ఆలనా పాలన చూడకుండా ఆశ్రమాలకు పంపుతున్న ఈ రోజుల్లో లినాన్నకు ప్రేమతో గత మూడు సంవత్సరాలుగా 9 చోట్ల నారాయణ సేవలి నిర్వహిస్తూ దాదాపు 1,000 మందికి ఆకలిని తీరుస్తున్న శ్రీనివాసులు గారు నేటి యువతకు ఆదర్శం. వివరాల్లోకెళ్తే అనంతపురంలో నివాసం నివాసం ఉంటున్న లిశ్రీనివాసులు తండ్రి కీర్తిశేషులు మురుసు రామ్మూర్తి పార్నపల్లి కోన మల్లేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్త తృతీయ వర్ధంతిలి సందర్భంగా మూడు పూట్ల ప్రభుత్వాసుపత్రి వద్ద లెప్రసీ కాలనీ, అమ్మ ఒడి ,బేరాక, రాకేష్ వృద్ధాశ్రమం కురుగుంట అందుల ఆశ్రమం లక్ష్మీ నగర్ లోని రెయిన్బో, అనాథ పిల్లల ఆశ్రమం వివిధ ప్రాంతాలలో లిదాదాపు 1000 మందికి పైగా నారాయణ సేవ (అన్నదాన కార్యక్రమాన్ని తో పాటు ప్రభుత్వాసుపత్రి వద్ద ఎనిమిది వందల మందిని మజ్జిగ పంపిణీలి తదిత కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికు మార్ రాఘవేంద్ర నారాయణ వెంకట శేషయ్య చంద్రశేఖర్ దామోదర్ శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మళ్లీ అధికారం వైసిపిదే..
# రెండింతల సంక్షేమం అమలు చేస్తాం

**– వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని నిరుపే దలకు రెండింతలు మేలు చేసే మేనిఫెస్టోని సీఎం జగనన్న త్వరలో మీ ముందుకు తీసుకు రాబోతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ పేర్కొన్నారు. ఆదివారం తనకల్లు మండల పరిధిలోని బొంతల పల్లిలో జడ్పి టిసి జక్కల ఆదిశేషు ఆధ్వర్యంలో పలు వురు వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీలో చేరగా వారి కి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ ఆయన మాట్లాడు తూ దేశంలోని అత్యధిక ప్రజాదారణ కలిగిన సీఎం జగనన్నను చూ సి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీల నాయకుల దుర్చర్లను ఖండిస్తూ ఓటుతోనే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. నవరత్నాలలో భాగంగా ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చిన జగనన్న రాబోయే ఎన్నికల కోసం రెండిం తల మేలు చేసే మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. 58 నెలలుగా ప్రభుత్వ పథకాలను ఇంటి వద్దకే చేర్చిన వాలంటీర్ల వ్యవస్థపై అనేక ఆరోపణలు చేసి రద్దు చేయాలని చూస్తున్న చంద్రబా బును ఎవరు నమ్మరు. సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే ఇంటి వద్దకే వచ్చి సేవలందిస్తున్న వాలంటీర్లను తీసేసి వారి మనసులని నియమించుకొని పేదలను ఇబ్బంది లకు గురి చేయాలని చూస్తున్న చంద్రబా బును రాష్ట్రం నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారి లో గోవిందప్ప,వెంకటప్ప, నరసింహారెడ్డి, వేమన్న విష్ణువర్ధన్, ఆదిమూర్తి, నరసిం హులు, వెంకటరమణ, తో పాటు తదితరులు వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్ర మంలో వైకాపా రాష్ట్ర నాయకుడు వజ్ర భాస్కర్ రెడ్డి, సీఈసీ సభ్యులు జక్కల ఆదిశేషు, మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు కొక్కంటి శ్రీనివా సులు నాయుడు, భక్తవత్సల రెడ్డి, కొండా మల్లికార్జున అశోక్ రెడ్డి, సంజీవరెడ్డి మైనార్టీ నాయకులు బాబా ఫక్రుద్దీన్, కొండకమర్ల ముస్తఫా, జాహురుద్దీన్ కొండ య్య, చెరుకూరు రవి, బీసీ నాయకులు మో హన, స్థానిక నాయ కులు ఎంపీ నరసిం హులు, ఖలందర్ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరుతుందని, ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు వెంకటనారాయణ, రఘురామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ సదాశివన్ కాలనీలో టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కాలనీలో నివాసముంటున్న ప్రజలతో వారి సమస్యలను అడిగి తెలుసుకొని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట నారాయణ, రఘు రామయ్య మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా కాలనీలో నివాసం ఉంటున్నామని, ఇంతవరకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదని నాయకులు దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి అధికారంలో కొస్తేనే రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీతమ్మ దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల పట్టాలను ఇప్పిస్తామని వారికి నాయకులు హామీ ఇచ్చారు. వీటితోపాటు సూపర్ సిక్స్ పథకాలు ద్వారా 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంట్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి రూ 15,000 చొప్పున అందివ్వడం జరుగుతుందని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి ఇంటికి ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు రైతులకు సంవత్సరానికి రూ.20,000 చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని తెలిపారు. టిడిపి అధికారంలో కోసమే నిరుద్యోగులకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందించ అందించడం జరుగుతుందని తెలిపారు. టిడిపి కూటమి అధికారంలోకొస్తేనే ప్రజలకు అభివృద్ధి ,సంక్షేమం జరుగుతుందని కాలనీలో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించు కుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేష్ నాయక్, నారాయణప్ప, బండి పోతన్న, బాబావలి, మస్తాన్ యనమల రామంజి, లక్ష్మీ నాయక్, పోలేరప్ప, గూడె సబ్, పాల్గొన్నారు.

## నేడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నల్లచెరువు, మేజర్ న్యూస్ :కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ నేడు మండలంలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్ మొలకలపల్లి సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి హరి సుధాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని జోగన్నపేట, బొమ్మ రెడ్డిపల్లి, చిన్న ఎల్లంపల్లి ,రాట్నాలపల్లి, చెవిటి వారి పల్లి, తిరుమల దేవరపల్లి, మద్దిమడుగు, నీలవాండ్లపల్లి , దామ వాండ్లపల్లి, కే. పూలకుంట గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతోం దన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులు ప్రచార కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## గుంతకల్లులో పోలీసుల ఫుట్ మార్చ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని క్రిటికల్ వీధులలో పోలీసులు ఫుట్ మార్చ్ చేశారు. గుంతకల్లు డీఎస్పీ జి.శివభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగిన ఫుట్ మార్చ్ తో ఎన్నికల వేళ ప్రజల్లో భరోసా కల్గింది. అనంతరం... ఆంథోని కాలనీలో డీఎస్పీ ప్రజలతో సమావేశమయ్యారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టామని... ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్క రూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. డీఎస్పీ, గుంతకల్లు ఒన్ టౌన్, టూటౌన్ సి.ఐ లు రామసుబ్బయ్య, గణేష్ , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ వీరహనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీకి తరలిరండి

**భజరంగ్ దళ్ వీర భజరంగీలచే నిర్వహణ**

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** హనుమంతుడు మనోవిగ్రహం కలవాడు. గాలితో సమానంగా ప్రయాణం చేసేవాడు. ఇంద్రియ నిగ్రహం కలిగినవాడు. వానరులలో శ్రేష్ఠుడు, రామభక్తుడు, బలవంతుడు, రామకార్యంలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న ధన్యజీవుడు, హనుమంతుని జీవితం హిందూ జాతికి ముఖ్యంగా యువకులకు ఆదర్శం. హనుమంతుని జీవిత ఆదర్శాన్ని యువకులకు అందించడానికి నాడు హనుమంతుడు నిర్వర్తించిన స్వామి కార్యం. సమాజ కార్యం నేడు ప్రతి ఒక్క హిందూ యువకుడు నిర్వర్తించవలసిన అవసరం ఎంతైనా వుంది. హిందూ సమాజానికి ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కోవడానికి యువకుల్లో దేశభక్తిని నిర్మాణం చేయడానికి భజరంగ్ దళ్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అందులో భాగంగా వీరహనుమాన్ విజయయాత్ర ఈ నెల 23వ తేదిన మంగళవారము ఉదయం 7గంటలకు జరిగే మోటర్ బైక్ ర్యాలీలో పాల్గొని హిందూ సమైక్యతను చాటండని, కాషాయ ప్రభంజనాన్ని సృష్టించండంటు



విజయయాత్రను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి గుమ్మనూరు సోదరులైన శ్రీనివాసులను ఆహ్వానించడం జరిగిందన్నారు. యాత్రమార్గము బీరప్ప స్వామి దేవాలయము నుండి పాతగుంతకల్లు వాల్మీకి సర్కిల్, 60 అడుగుల రోడ్డు, పొట్టిశ్రీరాములు సర్కిల్, మెయిన్ రోడ్డు, మార్కెట్ రోడ్డు, కసాపురం రోడ్డు మీదుగా శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానము కసాపురం వరకు వుంటుందని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# వడ్డెర్ల సంపూర్ణ మద్దతు వైకాపాకే



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఉన్న వడ్డేర్ల కులస్తుల మద్దతు వైకాపాకేనని పలువురు వడ్డేర సంఘం నాయకులు తెలిపారు. స్థానిక వైకాపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 40సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగుదేశం ప్రభుత్వం వడ్డేర్లను ఏనాడు ఆదుకోలేదని, వారిని ఓటర్లుగానే చూసి వాడుకున్నారన్నారు. అయితే వైఎస్సార్ ముఖ్యమంత్రి కాగానే 2ఎమ్మెల్యే, 2ఎమ్మెల్సీ, 4చైర్మన్ల పదువులు ఇచ్చి మా జాతిని గౌరవించడం జరిగిందని, ప్రపంచ ప్రఖ్యాత కలిగిన మా వడ్డేర జాతిని గౌరవించడం జరిగిందని, అట్టి వారికి కాకుండా మరో పార్టీకి మద్దతు ఇస్తే ప్రసక్తే లేదన్నారు. కొంతమంది సంఘాన్ని సంప్రదించకుండా తెలుగుదేశానికి మద్దతు తెలపడం సరైంది కాదని, వాటిని మేము ఖండిస్తున్నామని, వడ్డేర జాతి యావత్తు వైకాపా వెంటే నడిచి ఈ రాష్ట్రానికి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వడ్డేర ఉపాధ్యాక్షులు ఆంజినప్ప, ఎంపిటిసి శేఖర్, వెంకటేశ్, ప్రకాశ్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బిజేపిలోకి చేరిక

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్ గా ఉన్న బోయ లక్ష్మీనారాయణ ఆ పార్టీ రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆయనతోపాటు కమ్మవారిపల్లి కళ్యాణ్ మరియు 100మంది యువకులు బిజెపిలో చేరారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం ఆయన పరిపాలనకు ఆకర్షితులై అదేవిధంగా జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో పనిచేయాలని నిర్ణయించుకుని ఈ రోజు ఆయన సమక్షంలో పార్టీలో చేరాను అని అదేవిధంగా పార్టీ బలోపేతానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీనారాయణను పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, నసురుల్లా, కచర్ల హరీష్, చలం, ముంతాజమ్మ, రామాంజనమ్మ, నాగలక్ష్మి నాగరత్న, ముద్దుకృష్ణ అశ్వత్థ నరేష్ కొర్రు ఆంజనేయులు, శ్రీనివాసులు, లక్ష్మి నరసింహ, గంగాధర, లక్ష్మీపతి, లక్ష్మి రెడ్డి, నాగరాజు యాదవ్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను, ఎంపీ అభ్యర్థి బికేలను గెలిపించుకోవాలి

**- యువ నాయకుడు నిమ్మల యువశేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణ యువ నాయకుడు నిమ్మల యువ శేఖర్‌తో స్థానిక షిరిడి సాయి బూడిద దిన్నె ప్రాంతంలో ఉన్న యువకులు స్థానిక సమస్యలు గురించి చర్చించి అలాగే రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ నీ ఎలా గెలిపించుకోవాలి అనేక విషయాలు చర్చించి పార్టీని తప్పకుండా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మను అలాగే ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథిని గెలిపించుకోవాలని తద్వారా మన ఊరి సమస్యలు స్థానిక సమస్యలు అన్నింటిని పరిష్కరించకోగలమని వారికి నిమ్మల యువ శేఖర్ తెలిపారు.